TGTEL/25/A4111

# మంచితనం

దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online

బుధవారం, జూలై 29 2026, సంపుటి : 03 సంచిక : 13 - పేజీలు - 8 వెల : 5 రూ/..




### ఆఫ్‌లైన్‌లో పరీక్షల నిర్వహణ వల్ల

## సమస్యలు ఎక్కువ వస్తున్నాయి



**న్యూ ఢిల్లీ :** దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,, ఆఫ్‌లైన్‌లో పరీక్షల నిర్వహణ వల్ల సమస్యలు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్? చేశారు. విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం చేస్తోందని, యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోందని ఆరోపించారు. విద్య, వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. గ్లోబరీనా వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి : కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో ప్రక్షాళనపై ఆలోచిస్తామని సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామని, రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించామని గుర్తు చేశారు. విద్యార్థులకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తోందని, గ్లోబరీనా వంటి సంస్థలు నాడు తెలంగాణలో అక్రమాలకు పాల్పడ్డాయని, నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల సీబీఎస్ఈకి విస్తరించారని, గ్లోబరీనా వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్య ఉండదు : కేంద్ర చట్టాల మేరకు రాష్ట్రంలో చట్టాలు రూపొందిస్తామని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కొట్టేయాలని చూసిన సంస్థలపై విచారణ జరుగుతోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బకాయి పెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ. 8 వేల కోట్లు భారంగా మారిందని అన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ తాము ఇవ్వట్లేదనే భ్రమలు కల్పించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై రామచందర్‌రావు, ఆర్. కృష్ణయ్య పదేపదే ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఏపీలో రూ. 10 వేల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆర్. కృష్ణయ్య ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీ రాష్ట్రంలో బకాయిలపై మాట్లాడరని సీఎం తెలిపారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది.. అక్కడ బకాయిలపై మాట్లాడాలని, ఏపీలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాక తెలంగాణ గురించి మాట్లాడితే బాగుంటుందని సూచించారు. ఏ ఏడాదికి సంబంధించిన బకాయిలు అదే ఏడాది చెల్లిస్తామని, ఏటా ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించేందుకు ప్రణాళికలు రచించామని, భవిష్యత్తులో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్య తెలంగాణలో ఉండదని స్పష్టం చేశారు. విద్యాశాఖలో రాష్ట్ర పరిధి అధికారాలను కేంద్రం లాక్కునే ప్రయత్నం. యూనివర్సిటీలపై ఆధిపత్యం చలాయించాలని కేంద్రం యత్నిస్తోంది. విద్య వీలైనంత వరకు రాష్ట్ర పరిధిలో ఉంటే తప్పిదాలు జరగకుండా ఉంటాయి.

### విద్యార్థులు ఏమైనా

## ఉగ్రవాదులా?



**న్యూ ఢిల్లీ :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. విద్యా ర్థులను పోలీసులు లాఠీలతో కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించారని, ముఖ్య ంగా బాలికల వస్త్రాలు లాగి, అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపి ంచారు. జరిగిన అక్రమాలపై పోరాడుతున్న యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయో గించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా? అని మోదీ సర్కార్?ను లోక్‌సభలో నిలదీశారు. విద్యార్థులపై టియ ర్ గ్యాస్, లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు ప్రయో గించాల్సిన అవసరం ఏమొచ్చింది? యువ తులను అవమానిస్తూ, వారి బట్టలు చించి, దారుణంగా కొట్టించాల్సిన అవసరం ఏము ంది? దేశ యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయోగించాల్సిన ఏమొచ్చింది?

### పోలీసుల తీరుపై

## సీజేఐ ఆగ్రహం.



**న్యూ ఢిల్లీ :** జూలై 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ నిరసనకారులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్, బలప్రయోగంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతియుత నిరసనలను అణచివేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులను తేల్చేందుకు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పోలీసులు చేసిన దాడిలో ఓ యువకుడు కంటిచూపు కోల్పోయాడని, ఒక యువతి ఐసీయూలో చేరిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిరసనకారులపై మేకులు ఉన్న లాఠీలు, ఎలక్ట్రిక్ బ్యాటన్లు ఇంకా పెల్లెట్ గన్లను వాడటంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. సాధారణ దుస్తుల్లో ఉన్నవారు కూడా ఆందోళనకారులపై దాడులకు పాల్పడ్డారని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తంచేసే హక్కు అందరికీ ఉందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. ఆందోళనలను నియంత్రించే సమయంలో పోలీసులు పరిమితులు దాటకూడదని, గతంలో కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తుంగలో తొక్కారని వ్యాఖ్యానించింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టియర్ గ్యాస్, లాఠీచార్జ్ వాడకంపై కొత్త పోలీసు ప్రోటోకాల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది.

### ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

## 'రైతునేస్తం' కీలక పాత్ర:



**హైదరాబాద్, జులై 28**

రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు అన్నారు. (మంగళవారం) రైతు నేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాల యం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుస ంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకు ందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయో జనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళ వారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తల సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందని ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

### హైడ్రా అధికారిగా ఎవరిని నియమించాలనే


## విచక్షణ ప్రభుత్వానికి ఉంది



**న్యూఢిల్లీ, జులై 28:** హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విలే కర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరు కోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమిం చింది పేదలా? పెద్దలా? అని వి పక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దల దా? అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభి వర్ణించారు. హైడ్రాకు ఉన్న తాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు.

### అంతర్జాతీయ సంస్థలతో

## ఏపీ ప్రభుత్వం ఒప్పందం.



**అమరావతి, జులై 28:** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో ముఖ్యమైన అడుగు పడింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ మరియు క్యూర్ ఏఐ సంస్థలతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పం దాలు కుదు ర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షం లో ఈ ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా అమరావతిలో దేశంలోనే తొలి సారిగా 'ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకా లజీ' విధానాన్ని అందుబాటులోకి తీసుకు రానున్నారు. 1. అమరావతిలో అధునాతన క్యాన్సర్ పరీక్షల కేంద్రంఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు మరియు రొమ్ము క్యాన్సర్ బాధితులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు చేస్తారు. దీనివల్ల క్యాన్సర్ వ్యాధిని ముందే గుర్తించి, రోగులకు మరింత వేగంగా, కచ్చితమైన వైద్యం అందించడానికి వీలవుతుంది. 2. అందరికీ తక్కువ ధరలోనే నాణ్యమైన వైద్యంఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆయన సూచించారు. ఈ భాగస్వామ్యంతో ఏపీ హెల్త్‌కేర్ -- రీసెర్చ్ రంగాలు సరికొత్త ఎత్తుకు ఎదుగుతాయని నిపుణులు విశ్వసిస్తున్నారు.

### ట్రైనీ ఐపీఎస్ ఉదయ్

## కృష్ణారెడ్డి అరెస్ట్



**హైదరాబాద్, జులై 28:** సహచర ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ వద్ద అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శంకరపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు దర్యాప్తును ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ బదిలీ చేశారు. స్పందించిన రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డినీ చట్ట పరిధిలో ప్రొసీజర్ ప్రకారం విచారిస్తామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో డీసీపీ మాట్లాడుతూ.. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, ఆధారాలు బేస్ చేసుకొని అతడిని విచారిస్తామని చెప్పారు. అరెస్టు చేయాలా? లేక నోటీసులు ఇచ్చి విచారించాలా? అనేది అతడిపై నమోదైన సెక్షన్స్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఉదయ్ కృష్ణారెడ్డిపై కొన్ని అభియాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై పూర్తి సమాచారాన్ని తర్వాత వెల్లడిస్తామని అన్నారు. ఈ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు

## హైడ్రామా



**న్యూఢిల్లీ, జులై 28:** నీట్-యూజీ 2026 ప్రశ్న పత్రం లీక్ వివాదంతో ప్రారంభమైన ఆందోళనలు, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీశాయి. అయితే మొదట ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కంటే ముందు ఆయనను వేరే శాఖకు మార్చాలని ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ప్రశ్న పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులతో జరిపిన తొలి చర్చల్లో కేంద్రం ధర్మేంద్ర ప్రధాన్ శాఖను మాత్రమే మార్చే ప్రతిపాదనను చేసిందని సమాచారం. అయితే ఆ ప్రతిపాదనను సీజేపీ ప్రతి నిధులు పూర్తిగా తిరస్కరి ంచినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను బీజేపీ ఖండించింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, కల్పిత మైనవని పేర్కొంది. ఈ అంశం పై బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర స్పందించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమనే ఇదన్నారు. ప్రధాన్ మంత్రిత్వ శాఖ మారుస్తామన్న ప్రతిపాదనేదీ కేంద్రం చేయలేదని చెప్పారు. ఇవన్నీ నిరాధార కథనాలేనని కొట్టిపారేశారు. కేవలం సంచలనాల కోసం ఇలాంటి అసత్య వార్తలను వ్యాప్తి చేయవద్దని హితవు పలికారు.

# సెక్యూరిటీ గార్డ్ కి రావలసిన వేతనం ఇప్పించిన.

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు**

**శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



(కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రీలోని "శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ లో" సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, సెక్యూరిటీ కృష్ణారావు నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... కృష్ణారావు గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఉండగా అవి ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావుని ఇబ్బంది పెడుతూ పంపించేవారూ, కార్మికుడు కృష్ణారావుకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియురాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, శ్రీ శివశక్తి మేనేజ్మెంట్ సెక్యూరిటీ సర్వీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు కి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మొత్తం, గత సంవత్సరం ఒక్క నెల డిసెంబర్ వేతనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ కృష్ణారావు మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ బోనాల జాతర సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



(కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ ఎస్ఎం, న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి లోని ఏఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూ జెఎఫ్ కూకట్ పల్లి అధ్యక్షుడు ఎర్ర యాకన్నకి, ప్రధాన కార్యదర్శి అంజిబాబుకి ఘనంగా శాలువతో సన్మానం

**--- శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్.**



(కుత్బుల్లాపూర్
కూకట్ పల్లి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర యాకన్నకి, అలాగే ప్రధాన కార్యదర్శిగా (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబుకి గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సమాజానికి సేవ చేసే దిశగా ఎర్ర యాకన్న సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన జర్నలిజం రంగంలో చేస్తున్న సేవలను అందరూ ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ప్రజలకు నిజాయితీగా చేరవేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి సీనియర్ జర్నలిస్ట్ పుట్టి నగేష్, అనిల్ కిషోర్,శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వారంతపు అంగడి నీ మార్చొద్దుంటూ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన వర్తక సంఘం, గ్రామస్థులు



(కుత్బుల్లాపూర్
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వారాంతపు అంగడి (బుధవారం సంత)ను మార్చొద్దంటూ వర్తక సంఘం సభ్యులు,మున్సిపల్ చైర్మన్ జనార్దన్ ముదిరాజు కి, కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.. వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ వారానికి ఒకసారి జరిగే అంగడి మార్చడం వలన మా వ్యాపారాలు దెబ్బతింటాయని అందరికీ సొంత భవనాలలో షాపులో లేనందున మేము అద్దెకు తీసుకున్న వారికి కిరాయిలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున ఇప్పటికే జిన్నారం మండలం నుండి గుమ్మడిదల మండలం విడిపోయి గ్రామాలలో అంగళ్ళు పెరిగిపోయి జిన్నారంలో వ్యాపారాలు బాగా నడవడం లేదని అంగడిని మార్చడం వల్ల మా వ్యాపారాలు పూర్తిగా నష్టపోతామని వ్యాపారస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ నరేందర్ రెడ్డి స్పందిస్తూ కొద్ది మార్పులతో అంగడిని కొనసాగిస్తామని మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు వెంకటేష్ గౌడ్ నిరంజన్ రెడ్డి ,మార్వాడి సురేందర్, నవీన్ రెడ్డి ,ఫణి భూషణ్ గుప్త,బాలగౌడ్ ,రాజ్ కుమార్, రాజు గౌడ్ ,మొబైల్ చిన్న, హరి సతీష్, శ్రవణ్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ ,బ్రహ్మేందర్ గౌడ్ ,నిఖిల్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయాలి: దేప భాస్కర్ రెడ్డి



మంచితనం జర్నలిస్ట్ మహేశ్వరం:తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌ను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈరోజు వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌కు శాలువా కప్పి అభినం దనలు తెలియజేసిన దేప భాస్కర్ రెడ్డి, బ్రాహ్మణ సంక్షేమ పరి షత్ ఉపాధ్యక్షుడిగా ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహి స్తూ సమాజంలోని నిరుపేద బ్రాహ్మణ కుటుంబాల అభ్యున్నతి, సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పొన్నాడ సుబ్రహ్మ ణ్యం ప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా బ్రాహ్మణ సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం అంకి తభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, నవి, శ్రీమన్నారాయణ, భాస్కర్, రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# 296 డివిజన్ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజా సమస్యలపై పర్యటన.



(కుత్బుల్లాపూర్
దుండిగల్ మున్సిపల్ 296 డివిజన్ పరిధిలోని చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పర్యటించారు..ఈ సందర్భంగా గ్రామంలో ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను కూడా పరిశీలించి, స్థానిక ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు..ప్రజలకు తగినంత తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎరువ శ్రీకర్ రెడ్డి, తుమ్మ సతీష్ రెడ్డి, జయ సారధి, వాటర్మ్యాన్ సుధాకర్ , ఎలక్ట్రీషియన్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# SIR కార్యక్రమంపై తహసీల్దార్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



మంచితనం జర్నలిస్ట్ యాచారం :
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాల మేరకు, కార్యక్రమం అమలు నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు కార్యక్రమం పురోగతిపై మండల తహసీల్దార్ గారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రక్రియను పారదర్శకంగా, వేగవం తంగా పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చర్చించారు. కార్యక్రమం అమలులో అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొటే శ్రీశైలం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, తక్కళ్లపల్లి సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి, మండల సూపర్‌వైజర్లు కోరే జగదీశ్ రావు, గొరిగే హరికిషన్, నాయిని శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంబాలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
బుధవారం,
జూలై 29 2026


# 500 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల ఫలితాలు విడుదల



**హైదరాబాద్:**డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (తెలంగా ణ వైద్య విధాన పరిషత్) పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్లలో స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల ఫలి తాలు విడుదల అయ్యాయి. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, రేడియాలజీ విభాగాల్లోని మొత్తం 500 పోస్టులకు సంబంధించిన ఫలితాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మంగ ళవారం విడుదల చేసిం ది.డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ పరిధి లోని హాస్పిటల్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం 1,616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో అనస్థీషియా, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ విభా గాలకు సంబంధించిన 692 పోస్టుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఎంపికైన అభ్యర్థులకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలు అంద జేయగా, అధికారులు ఇటీవలే వారికి పోస్టి ంగ్స్ కూడా ఇచ్చారు.తాజాగా జనరల్ సర్జరీ -- 174, జనరల్ మెడిసిన్ --166, ఆర్థోపెడిక్స్ --89, రేడియాలజీ --71 చొప్పున మొత్తం 500 పోస్టులకు సంబం ధించిన ఫలితాలను ఎంహెచ్‌ఆర్‌బీ విడుదల చేసింది. ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల అనంతరం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసి, తుది ఫలి తాలను ప్రకటించింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఎంహె చ్‌ఎస్‌ఆర్‌బీ వెబ్‌సైట్‌లో అందుబాటు లో ఉంచినట్లు అధికా రులు తెలిపారు. ఈ పోస్టులకు ఎంపికైన డాక్టర్లకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అభినం దనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజ లకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నూతనంగా ఎంపికైన స్పెషలిస్ట్ డాక్టర్లు అంకి తభావంతో పనిచేయాలని ఆకాం క్షించా రు.ప్రభుత్వ హాస్పిటల్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత లేకుండా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యా నికి అనుగుణంగా, 24 విభాగాల్లో 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. నేటితో 1192 పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియను కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులను మంత్రి ఆదేశించారు.

# వెంటిలేటర్‌పైనే పెద్ది సుదర్శన్ రెడ్డి

## హెల్త్ బులెటిన్ విడుదల



**హైదరాబాద్:**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రివైద్యులు తెలిపారు. హఠాత్తుగా గుండె పోటుకు గురై వరంగల్‌లోని రోహిణి ఆస్ప త్రిలో సీపీఆర్ అనంతరం యశోదలో చేరిన ఆయనకు అం దిస్తున్న ట్రీట్మెంట్ వివరాలను డాక్టర్లు వెల్లడి ంచారు. మంగళవారం పెద్ది హెల్త్ బులెటిన్ ప్రకటిస్తూ.. అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూని ట్‌లో నిపుణుల బృందం తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పా రు.బీఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై యశో ద హాస్పిటల్స్ హెల్త్ బులెటిన్ విడుదల చేసిం ది. భారీ పల్మొనరీ ఎంబోలిజంతో షాక్‌కు గురైనందున సుదర్శన్ రెడ్డికి గుండెపోటు వచ్చింది. వెంటనే ఆయనకు వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రిలో చికిత్స అందించారు. అన ంతరం పెద్దిని యశోదకు తరలించారు. సుమారు 45 నిమిషాల పాటు సీపీఆర్ జూ=,‌ూజూూ నిర్వ హించి గుండె స్పందన పునరు ద్ధరించాం. వరంగల్‌లో థ్రాంబోలైసిస్ చిక ిత్స అందించారు. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ క్రిట ికల్ కేర్ యూనిట్‌లో నిపుణుల బృందం పర్య వేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఇప్పటికీ సుదర్శన్ రెడ్డివెంటిలేటర్‌పై చికిత్స చేస్తున్నా మని పేర్కొన్నారు.తక్కువ మోతాదులో మం దులతో పెద్ది రక్తపోటు, ఇతర కీలక అవ యవాల పనితీరు నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అలానే ఆయన శ్వాసక్రియ ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతోనేక ొనసా గుతోందని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చేరినప్ప టి నుంచి మాటలకు, నొప్పి ఉద్దీ పనలకు అర్థవంతమైన న్యూరా లజికల్ స్పందన లేదని తెలిపారు.బ్రెయిన్, జు స్కాన్లలో మెదడుకు ఆక్సిజన్ లోపం సూచించే లక్షణాలు కనిపి ంచాయని, 72 గం టల న్యూరాలజికల్ రీ-అసెస్‌మెంట్ జూలై 29, బుధవారంరేపు నిర్వహిస్తామని వైద్యులు చెప్పారు. రీ-అసెస్‌మెంట్ అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని హెల్త్ బులెటిన్‌లో వైద్యులు స్పష్టం చేశారు. పెద్ది ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివ రాలపై ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యు లకు సమాచారం అందిస్తున్నామని యశోదా ఆస్పత్రి అధికారులు వెల్లడించారు.

# మా ప్రభుత్వం రాగానే హైడ్రాను

## ఎత్తి బంగాళాఖాతంలో పడేస్తాం కేటీఆర్



**హైదరాబాద్:**నిన్న హైకోర్టు హైడ్రా అనేది 9 తలల విష సర్పం అని చెప్పింది. ముఖ్య మంత్రి ఇంత కంటే చెంపపెట్టు ముఖ్యమ ంత్రికి ఏముం టుంది.. సిగ్గుండాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమ ంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టు లతోపాటు పలు ఐటీ సంస్థల అంశాలను కేం ద్రమంత్రితో చర్చించారు.అనంతరం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావుతో కలిసి ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. బడా బాబులను మాత్రం వదిలిపెట్టి గరీబోళ్ల ఇండ్ల మీద పడి.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువులో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోద రుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు.

**భూమిని భూహారతిలాగా మింగుతున్నది నీ మంత్రులు కాదా..?**

కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే మీ అన్నా దమ్ములు కదా.. అంతరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది మీ మంత్రులు కదా.. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా.. అని కేటీఆర్ ప్రశ్నిం చారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల సంఖ్య సైజ్) ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవా ళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కార ణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా. మీ మం త్రులు.. అని ప్రశ్నించారు. కబ్జాకోరులు, భూదందాలు చేసేది.. భూమిని భూహారతిలా గా మింగుతున్నది నీ ప్రభుత్వం, నీ మంత్రులు కాదా.. ప్రజలకు తెల్వదా.. అని అన్నారు.హైడ్రా పేరుతో నువ్వు సృష్టిస్తున్న అరాచకం కొన్ని వేల ఇండ్లు హైద రాబాద్‌లో కూలగొట్టి ఒక ఇటుక పెట్టకుండా.. ఇల్లు కట్టకుండా విధ్వంసం సృష్టించి రియల్ ఎస్టేట ్‌ను సృష్టించి నువ్వు డబ్బులు సొమ్ము చేసుకుంటున్నవ్. పెద్ద పెద్ద బిల్డర్లు ఇవాళ చెరువుల్లో ఇండ్లు, బిల్డింగులు కడుతుంటే నీకు కనబడదు. కానీ ఇవాళ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నవ్. అందుకే మేమనేది హైడ్రా అనేది బ్లాక్‌మెయిలింగ్ ఎక్స్‌టార్షన్ టూల్ ఆఫ్ రేవంత్ రెడ్డి. అందుకే మా ప్రభుత్వం వచ్చిన మొదటి రోజే హైకోర్టు చెప్పిన విధంగా దాన్ని ఎత్తి బంగాళాఖాతంలో పడేస్తామన్నారు.

**రేవంత్ రెడ్డికి వేట కుక్కలా హైడ్రా..**

హైడ్రా రేవంత్ రెడ్డికి వేట కుక్కలా మారిందని కేటీఆర్ ఆరోపించారు. ఒక అధికారి 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టు చరిత్రలో ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. హైడ్రాను అడ్డు పెట్టుకుని బిల్డర్ల దగ్గర టాక్స్ వసూలు చేస్తున్న మాట వాస్తవం కాదా.. అన్నారు. నిజంగానే హైడ్రా మంచి పనులు చేస్తుంటే, రేవంత్ రెడ్డి సోదరుడి ఇల్లు, కాం గ్రెస్ నాయకుల ఫామ్ హౌసులు ఎందుకు కూలగొట్టడం లేదు.. చెప్పాలని డిమాండ్ చేశారు.

# బ్రేకింగ్ ట్రైనీ ఐపీఎస్

## ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్ట్



**మిర్యాలగూడ:** పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్టారెడ్డి అరెస్టయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోప ణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కృష్ణారెడ్డిని మిర్యాలగూడలో పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. రెండ ురోజులుగా గాలిస్తున్న పోలీ సులు మంగ ళవారం ఆయనను అరెస్ట్ చేశా రు. దాంతో, బాధితురాలి ఫిర్యాదుపై ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయను న్నారుమహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరో పణుల ఎదుర్కొ ంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఎట్టకేలకు పోలీ సులకు చిక్కారు. గత రెండు రోజులుగా పోలీ సుల కళ్లుగప్పి తిరుగుతున్న ఆయన మం గళవారం మిర్యాలగూడలో అరెస ్టయ్యారు. ఉదయ్ కృష్ణారెడ్డిని హైదరాబాద్ తీసుకొచ్చి స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు పోలీసు లు.హైదరాబాద్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్నారు ఉదయ్ కృష్టారెడ్డి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికా ర్డ్ చేసేందుకు ప్రయ త్నిం చగా.. ఆయన అందుబాటులో లేరు. హైద రాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఆయన కనిపించలేదు. గత 4 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీ సులు ఇచ్చేందుకు ప్రయ త్నించిన పోలీ సులు.. చివరకు ఆయన పరారీలో ఉన్నారని నిర్ధారించుకున్నారు. ఆయన కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు ఆయన మిర్యాల గూడలో పోలీసులకు చిక్కారు.

# బీఆర్ఎస్ నెదర్లాండ్స్ బృందంతో

## మహేశ్ బిగాల సమావేశం



**ఆమ్‌స్టర్‌డామ్:**ఆమ్‌స్టర్‌డామ్‌లో బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేశ్ బిగా లను బీఆ ర్ఎస్ నెద ర్లాండ్స్ బృందం కలి సింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చి ంచారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రవాస తెలంగాణ వాసుల పాత్రపై మాటా డారు. తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి కేసీఆర్ మళ్లీ ముఖ్యమ ంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో అవసరమని మహేశ్ బిగాల అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ మరోసారి అభి వృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆయన విశ్వా సం వ్యక్తం చేశారు.కేటీఆర్ ఆదేశాల మేరకు త్వరలోనే నెదర్లాండ్స్‌లో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి, పూర్తి స్థాయి నెదర్లాండ్స్ కమిటీని ప్రకటించనున్నట్లు ఆయ న వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని, బీఆర్ఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నెదర్లాండ్స్ బృందానికి ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నెదర్లాండ్స్ సభ్యులు పవన్, పృథ్వీ, సందీప్, సత్య, గణేశ్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నాడు ఎంపీ అర్వింద్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌తో రైతుల కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. ఈ నేపథ్యంలో యూరియా కొరతపై నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి యూరియాను బ్లాక్‌లో అమ్ముకొని, కొరత వచ్చిందని కేంద్రంపై నెడుతున్నాడని ఆరోపించాడు.తెలంగాణకు 2016-17లో 26.13 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇస్తే.. 2025-26లో 42.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం నుండి ఇచ్చామని పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జూలై మధ్యలో డీఏపీలలో 28 షోకాజ్ నోటీ సులు, 9 లైసెన్స్ క్యాన్సిలేషన్లు, 3 ఎఫ్ఐ ఆర్‌లు నమోదవ్వగా వీఇపై ఇన్వెస్టిగేషన్ చేస్తే అందరూ కాంగ్రెస్ వాళ్లేనని తేలిం దన్నారు. ప్రభుత్వం అసమర్థతను కప్పిపు చ్చుకునే ందు కు కేంద్రంపై నిందలు వేస్తుందన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

## డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభం




**హనుమకొండ చౌరస్తా:** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు వరంగల్ ప్రాంతీయ సంచాలకులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, అర్హత కలిగిన విద్యార్థులతో పాటు రెండేళ్ల పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు.డిగ్రీ ప్రవేశాల కోసం ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైన వారికి), పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రవేశాలకు ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలి పారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ప్రవేశ నమో దు పూర్తి చేసి, తాము ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రంలో సంబంధిత ధ్రువప త్రాలను సమర్పించాలని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-0101, ఫోన్ నంబర్లు 040-23680333, 040-23680444, 040-23680555లను సంప్రదించాలని జ్యోతి కోరారు.

### నాలుగేళ్ల బాలికపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి లైంగిక దాడి

# వరంగల్ జిల్లాలో దారుణం



**వరంగల్:** వరంగల్ జిల్లాలో దారుణం జరిగి ంది. నాలుగేళ్ల బాలికపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన తాటికాయల భాస్కర్ (50) జనగాం జిల్లా జఫర్‌గఢ్ మండలంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నా డు. ఆదివారం రాత్రి సమయంలో గ్రామం లోని తన ఇంటి ముందు ఆడుకుంటున్న నాలుగేండ్ల బాలికకు మాయమాటలు చెప్పి భాస్కర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు.

మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY

# అదృశ్యమైన కేజీబీవీ బాలికల ఆచూకీ లభ్యం




**అమరావతి:** ఏపీలోని పల్నాడు జిల్లా నకరికల్లు కేజీవీబీనుంచి అదృశ్యమైన ఇంటర్, ఆరో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినుల ఆచూకీ లభ్యమైంది. మంగళవారం ఉదయం నకరికల్లు కేజీబీవీ నుంచి ఇద్దరు బాలికలు కనిపించకుండా పోయారు. వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సెల్ ఫోన్ ఆధారంగా బాలికలు నరసరా వుపేటలో ఉన్నట్లుగుర్తించితల్లిదండ్రులకుఅప్పగించారు.

# అవకాశాలు సద్వినియోగం చేసుకోండి
## యువతకు నారా భువనేశ్వరి పిలుపు



**చిత్తూరు:** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువేశ్వరి స్పష్టం చేశారు. వివేకవంతమైన ఆలోచనలతో నిర్ణయాలు తీసుకోవాలని వారికి సూచించారు. కుప్పం పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం స్థానిక పీఈఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల క్రీడలను వీక్షించారు. అలాగే క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఆమె పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులతో కలిసి క్విజ్ పోటీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కుటుంబం ఇబ్బందుల్లో ఉంటే తల్లిదండ్రులకు పిల్లలు అండగా నిలవాలని సూచించారు. మంచి వ్యక్తులతో స్నేహం మన ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. తన మనవడు దేవాన్ష్ పుస్తకాలు బాగా చదువుతాడని.. టీవీ, మొబైల్‌కి దూరంగా ఉంటాడని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయని వివరించారు. విద్యార్థుల చదువుకు చేయూత అందించేందుకు మన ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఒక్కో బిడ్డకు రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందిస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రైవేటు నుంచి 1.06 లక్షల మంది విద్యార్థులు మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని సోదాహరణగా వివరించా రు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు నారా భువనేశ్వరి సూచించారు. డ్రగ్స్‌తో జీవితాలు నాశనమవుతాయని.. వ్యసనాల నుంచి బయటపడటం చాలా కష్టమని అన్నారు. పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదని పేర్కొన్నారు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. అలాంటి చర్యల వల్ల కన్నతల్లిదండ్రులు కుంగిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని.. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేమన్నారు. గురువులు మార్గదర్శకులని.. వారిని గౌరవించాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. జాతిపిత మహాత్మాగాంధీ, ప్రధాని నరేంద్రమోదీ వంటి వారి నుంచి స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. మహాత్మునిలా సమాజానికి సేవ చేసే గుణం అలవరుచుకోవాలని విద్యార్థులతో అన్నారు. యువత చేతిలోనే మన దేశ భవిష్యత్ ఉందని గుర్తు చేశారు.

ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారికి సూచించారు. లక్ష్యంతో ముందుకెళ్తే టీచర్, ఇంజినీర్, డాక్టర్, బిజినెస్ మ్యాన్, పోలీస్, ఐఏఎస్, ఐపీఎస్ ఏదైనా సాధిం చవచ్చని విద్యార్థులకు స్పష్టం చేశారు. దేశ రక్షణలో పోలీసుల సేవలు అమూల్యమైనవని అభివర్ణించారు.

# డీఎస్సీపై బహిరంగ చర్చకు రండి
## వైసీపీ నేతలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సవాల్



**విశాఖపట్నం:** వైసీపీ నేతలకు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ విసిరిన సవాల్‌ను వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలన్నారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని జగన్, వైసీపీకి ఛాలెంజ్ చేశారు. జగన్, ఆయన టీంకు బుద్ధి లేదని.. ప్రజలకు మంచి చేస్తున్నా కూడా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రి అయ్యాకే.. విద్యారంగంలో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారని.. పెనుమార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. లోకేశ్‌ను వైసీపీ నేతలు రాజీనామా చేయమనడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబాలను వైసీపీ నేతలు అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు మెండుగా వస్తున్నాయన్నారు. ఏపీ బ్రాండ్‌ను చెడగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇదే పద్ధతిలో వైసీపీ వెళ్తే.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి 11 సీట్లు కూడా రావని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ సోదరుడు మృతి



**కృష్ణా జిల్లా:** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బొమ్మ లూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ఆగివున్న లారీని ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్క డికక్కడే మరణించగా.. అతని భార్య తీవ్రంగా గాయపడింది.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు సోదరుడు నున్నా సురేశ్‌గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన అతని భార్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ యాక్సిడెంట్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నున్నా సురేశ్ దంపతులు విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం మంత్రి నాదెండ్ల



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని అన్నారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు.
ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబో యే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ వెరైటీ రైస్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మం త్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# శివాని ఆత్మహత్య కేసు సూసైడ్ నోట్‌పై పోలీసుల విచారణ




**పోలవరం జిల్లా:** జిల్లాలోని రంపచోడవరంలో 10వ తరగతి విద్యార్థిని ముద్రం శివాని ఆత్మహత్యపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యను పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫొటో దిగిన మూడు రోజులకే శివాని ఆత్మహత్య చేసుకోవడాన్ని తోటి విద్యార్థులు జీర్ణించుకోలేక పోతున్న పరిస్థితి. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), క్లూస్ టీమ్స్.. సంఘటనా స్థలంలో అన్ని ఆధారాలను సేకరించారు. శివాని రాసిన సూసైడ్ నోట్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. సెల్‌ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ కాల్ డేటా ఆధారంగా విచారణ చేపట్టారు. కుటుంబ కలహాల నేపథ్యంలో శివాని కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. 'అమ్మ, అన్నయ్య, వదిన, అమ్మమ్మ ఎప్పటికైనా కలవండి. ద్వేషించుకోకండి' అంటూ శివాని సూసైట్ నోట్‌లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బొండా ఉమా వివరణతో సంతృప్తి చెందిన అధిష్ఠానం




**అమరావతి:** ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభక హాజరై.. వైసీపీ నేతలను కలిసిన వ్యవహారంపై టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు ఇచ్చిన వివరణతో పార్టీ అధిష్ఠానం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ అంశంపై పార్టీ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ముందు బొండా ఉమా హాజరై తన వివరణను అందించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడు బొండా ఉమాకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. పార్టీలో అంతర్గతంగా చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని వారు ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి టీడీపీ చేసిన మేలు, ప్రత్యర్థి పార్టీ చేసిన ద్రోహం గురించి మీకు బాగా తెలుసు కదా అని మంత్రి నిమ్మల.. బోండా ఉమాతో వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అయితే ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభకు హాజరైన విషయాన్ని మాత్రం తాము తప్పుబట్టడం లేదని పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే సభ అనంతరం బొండా ఉమా చేసిన వ్యాఖ్యలు పార్టీకి నష్టం కలిగించేలా ఉన్నందునే వివరణ కోరాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని తీవ్రంగా విమర్శించిన వ్యక్తులతో సఖ్యతగా కనిపించడం పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయని వారు అభిప్రాయపడ్డారు. అలాగే తమ వ్యాఖ్యలను వక్రీకరించే అవకాశం ఉన్న మీడియా సంస్థలకు ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారని కూడా బొండా ఉమాను ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై స్పందించిన బోండా ఉమా.. సమన్వయ లోపం కారణంగానే కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ పార్టీ అధిష్టానానికి వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తిని కాదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బొండా ఉమ వివరణతో సంతృప్తి చెందిన పార్టీ అధిష్టానం ఈ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించినట్లు చర్చ జరుగుతోంది.

# అంగన్వాడీల పేరుతో విషప్రచారం
## వైసీపీపై మంత్రి లోకేశ్ ఫైర్



**అమరావతి:** అంగన్వాడీల విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనే అంగన్వాడీలకు అమ్మఒడి పథకం అందలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లికి వందనం అమలు చేసిందని తెలిపారు. పెనమలూరు నియోజకవర్గంలో తనకు మద్దతుగా అంగన్వాడీలు నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీని వైసీపీ నేతలు కావాలనే నిరసన కార్యక్రమంగా చూపుతున్నారని మండిపడ్డారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 'ఫేక్ వర్సెస్ రియల్' పేరుతో వీడియోను విడుదల చేశారు. అంగన్వాడీల పేరుతో విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి తెలిపారు.వైసీపీ హయాంలో అంగన్వాడీ కార్యకర్తలకు అమ్మఒడి ఇవ్వకుండా గొడ్డలి పార్టీ అన్యాయం చేసిందని మంత్రి మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు తల్లికి వందనం పథకం వర్తింపజేయడంతో సంతోషంతో వారు నా పెనమలూరు నియోజకవర్గ పర్యటనలో కృతజ్ఞతలు తెలిపారు.

గొడ్డలిపోటును గుండెపో టుగా ప్రచారం చేసిన గొడ్డలి పార్టీ.. అంగ న్వాడీల ఈ కృతజ్ఞత ర్యాలీని, నిరసన ర్యాలీ అంటూ విష ప్రచారం చేస్తోంది' అని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# టమోటా కిలో రూ 10లోపే




**అనంతపురం:** టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. సీజన్ ప్రారంభంలోనే పరిస్థితులు తలకిందులు కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోకి పడిపోయారు. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించలేదని కన్నీరు పెడుతున్నారు. కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని వాపోతున్నారు. చేసేదిలేక పంటను తోటలోనే వదిలేయడం, లేదంటే రోడ్లపక్క పారబోసే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి.

**ఆదిలోనే పతనమైన ధరలు**

ఉమ్మడి జిల్లాలో కొన్నేళ్లుగా టమోటా సాగు బాగా పెరిగింది. సాధారణంగా సీజన్ ప్రారంభంలో ధరలు ఆశాజనకంగా ఉంటా యి. దీంతో రైతులు ముందస్తుగా పంట సాగు చేస్తున్నారు. మే, జూన్‌లో ఎండలతో ప్రతికూల పరిస్థితులు ఉన్నా మొక్కలు నాటి సంరక్షించుకుంటున్నారు. దీని వల్ల సీజన్ ప్రారంభంలోనే పంట మార్కెట్‌కు తరలిస్తే మంచి గిట్టుబాటు ఉంటుందని రైతులు భావిస్తున్నారు. కానీ ఈసారి పరిస్థితి తల్లకిందులయింది. దిగుబడి బాగా ఉన్నా.. ధరల పతనంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కంబదూరు, కళ్యాణదుర్గం మండలాల్లో ఎక్కువగా సాగు చేశారు.

# ఒక అధికారికి ఒకే కారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు




ఇకపై ఒక ప్రభుత్వ అధికారికి ఒకే కారు విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖకు సంబంధించిన పద్దుల విభాగం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా 'ఒక అధికారికి ఒకే ప్రభుత్వ కారు (వన్ అఫీసర్.. వన్ అఫీషియల్ కార్)' అనే విధానాన్ని తీసుకొచ్చింది. దీనిలో భాగంగా కొత్త మార్గదర్శకాల్ని అమలు చేయనుంది ప్రభుత్వం. గతంలో ఒక అధికారికి ఒక శాఖకు చెందిన బాధ్యతలు ఉంటే ఒక కారు ఉండేది.ఆ అధికారికి అదనంగా మరో శాఖను కేటాయిస్తే.. ఆ శాఖ నుంచి ఇంకో ప్రభుత్వ కారు వినియోగించుకునే అవకాశం ఉండేది. అంటే, ఎన్ని శాఖలుంటే అన్ని శాఖలకు చెందిన కార్లను విచ్చలవిడిగా వాడేవారు. ఇకపై అలా కుదరదు. ఒక అధికారికి ఎన్ని శాఖలున్నా.. ముందుగా కేటాయించిన ఒక్క కారును మాత్రమే వాడుకోవాలి. అదనపు శాఖలు కేటాయించినంత మాత్రానే అదనపు కార్లను వాడకూడదు. అంటే ఒక్క అధికారికి ఒకే కారు. వారి శాఖలతో పని లేదు. దీనివల్ల ప్రభుత్వం విధుల కోసం కేటాయించే కార్ల దుర్వినియోగం ఆగుతుందని, వేరు వేరు కార్లు వాడటం కుదరదని, నిధులు కూడా మిగులుతాయని కేంద్రం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాల్లో వాహనాల వినియోగానికి సంబంధించి 2022 సెప్టెంబర్లో విడుదల చేసిన మార్గదర్శకాలకు అదనంగా కొత్త మార్గదర్శకాలను కేంద్రం విడుదల చేసింది.వేర్వేరు మంత్రిత్వ శాఖలు లేదా విభాగాల్ని అధికారులు పర్యవేక్షించినా సరే.. వారికి ఇకపై ఒకే కారును కేటాయించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం అమలువల్ల మిగిలిపోయే వాహనాల్ని ప్రభుత్వ స్వాధీనంలోనే ఉంచాలి. వాటిని ఇకపై అనధికారికంగా వాడటం కుదరదు. ప్రభుత్వ వనరుల్ని సమర్థవంతంగా వాడటం, దుర్వినియోగాన్ని అరికట్టడం, రవాణా ఖర్చుల్ని తగ్గించడం అనే ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ఇకపై ఈ నిబంధనలు అమలవుతాయి.

# ప్రియుడితో ఫోన్‌కాల్ మాట్లాడుతుండగా ఏడ్చిన మూడేళ్ల కొడుకు గొంతు నులిమి చంపిన తల్లి




**ఉత్తర ప్రదేశ్:** ఉత్తర ప్రదేశ్ లో దారుణం జరిగింది. తన ప్రియుడితో ఫోన్ కాల్ మాట్లాడుతుండగా ఏడుస్తున్నాడని మూడేళ్ల కొడుకును హత్య చేసింది కసాయి తల్లి. ఈ ఘటన జూన్ 28న, ఉత్తర ప్రదేశ్, బల్దేవ్ పోలీస్ స్టేషన్ ఏరియాలోని చౌలి గ్రామంలో జరిగింది. దీనిపై బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితురాలిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ మురళి గుప్తా అనే వ్యక్తి స్తానికంగా ఒక మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. జూన్ 28న అతడి భార్య రుచి జిందాల్ ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతోంది.లవర్‌తో ఫోన్ మాట్లాడుతున్న సమయంలో వారి మూడేళ్ల కొడుకు ఆపకుండా ఏడుస్తూనే ఉన్నాడు. ఈ సమయంలో తీవ్ర కోపానికి గురైన రుచి.. తన కొడుకును గొంతు నులిమి చంపేసింది. ఈ ఘటనలో బాలుడు స్పృహ తప్పిపడిపోయాడు. వెంటనే ఆందోళనకు గురైన ఆ మహిళ తమ కొడుకు అనారోగ్యానికి గురై, స్పృహ తప్పి పడిపోయాడని, స్పందన లేదని భర్త కృష్ణ మురళికి ఫోన్ చేసి చెప్పింది. దీంతో వెంటనే అతడు తన మూడేళ్ల కొడుకును వివిధ ఆస్పత్రులకు తీసుకెళ్లారు. చివరకు మధురలోని ఒక ఆస్పత్రికి తీసుకెళ్లగా బాలుడు మరణించినట్లు చెప్పారు. ఈ సమయంలో బాలుడి మృతిపై తండ్రికి, ఇతర కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు కలగలేదు. అంతకుముందు రోజు పోలియో చుక్కలు వేయించడం వల్ల కూడా బాలుడు అనారోగ్యానికి గురయ్యాడని భావించి, చివరకు అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం తల్లి రుచి ప్రవర్తనపై అనుమానం వచ్చిన ఆమె బావ గోవింద్ గుప్తా తన ఫోన్ చెక్ చేశాడు. అందులో ఒక వ్యక్తికి ఆమె తరచూ కాల్ చేసినట్లు గుర్తించారు.దీంతో బాలుడి మృతిపై అనుమానం కలిగింది. ఇదే సమయంలో ఆమె తన ప్రియుడితో కొడుకును హత్య చేసిన ఘటన గురించి వివరిస్తుండగా ఆమె భర్త విన్నాడు. దీంతో వారు రుచి జిందాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆమె తన నేరం అంగీకరించినట్లు పోలీసులు చెప్పారు. ఇదే సమయంలో బాలుడి పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురు చూస్తున్నారు. బాలుడి పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అయితే, ఇంకా నిందితురాలిని అరెస్టు చేయలేదని వెల్లడించారు.

# వాళ్లు ఉగ్రవాదులా

## విద్యార్థులపట్ల కేంద్రం తీరుపై ప్రియాంకాగాంధీ ఫైర్



యాంటీ–పేపర్ లీక్ బిల్లు పై లోక్‌సభ లో జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వినియోగించడాన్ని, లాఠీఛార్జి చేయడాన్ని ఆమె తప్పు బట్టారు. ఆయుధాలు ప్రయోగించడానికి వారేమైనా ఉగ్రవాదులా.. అని ప్రశ్నించారు.విద్యార్థుల మీద పోలీసుల దౌర్జన్యంపై ప్రధాని నరేంద్ర మోదీ.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ యువత తమ ప్రజాస్వామ్య హక్కులను శాంతియుతంగా వినియోగించుకుంటుండగా.. వారిపై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు. విద్యార్థుల నిరసనను ఆయుధాలతో అణచివేయాలని పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పేపర్ లీక్‌ల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రుల బాధ ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు.

# రేపిస్టులకు మద్దతు ఇచ్చిన ప్రహ్లాద్ జోషికి

## విద్యాశాఖ మంత్రి పదవా ప్రధానిపై రాహుల్ ధ్వజం



కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని ప్రధాని మోదీ నియమించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రహ్లాద్ జోషి నియామకంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రహ్లాద్ జోషి అత్యంత మోసకారి అని, పైగా రేపిస్టులకు మద్దతు పలికారని రాహుల్ అన్నారు. అలాంటి వ్యక్తికి విద్యాశాఖ మంత్రి పదవి ఎలా ఇస్తారని ప్రధాని మోదీని రాహుల్ ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మోదీ తీరుపై ఘాటు విమర్శలు చేశారు. "ఒక పక్క విద్యార్థులు, యువత దేశ విద్యావ్యవస్థపై ఆందోళన చేస్తున్నారు. ఎందరో యువతులు కూడా ఈ నిరసనల్లో పాల్గొంటున్నారు. వారిపై దాడి చేశారు. పైగా.. రేపిస్టులకు మద్దతు పలికిన వారి (ప్రహ్లాద్ జోషి)ని బీజేపీ నియమించింది. ఆయన అత్యంత నీచమైన వ్యక్తి. అత్యాచారం చేసేవారికి మద్దతుగా నిలిచేవారికంటే చెడ్డవారు ఉండరు. అలాంటిది ఆ వ్యక్తే దేశ విద్యాశాఖ మంత్రి అయ్యారు. క్యాబినెట్‌లో ఎంతో మంది ఉన్నారు. వారిలో ఇంకెవరినైనా ప్రధాని మోదీ విద్యాశాఖ మంత్రిగా నియమించాల్సింది. ఇది ప్రధాని నుంచి ఊహించని స్పందన.

ఇతరులెవరినైనా ఎంపిక చేయాల్సింది" అంటూ రాహుల్ విమర్శించారు.నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్తానంలో మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఎయిరిండియా విమాన ప్రమాదంపై అక్టోబర్‌లో

## తుది నివేదిక సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



**లండన్ :** గత ఏడాది జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై తుది నివేదికను వచ్చే అక్టోబర్‌లో సమర్పిస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఈ ప్రమాదంపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏ ఐబీ) విచారణ జరుపుతోంది. ప్రమాదం జరిగి ఏడాది గడిచినా ఇంకా ప్రభుత్వానికి నివేదిక అందలేదు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్ మాల్యా, జస్టిస్ వి.మోహన ఆధ్వర్యంలోని బెంచ్ మంగళవారం విచారణ జరిపింది.ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు సమాధానం ఇచ్చారు. ఈ ప్రమాదంపై ఏఏఐబీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోందని, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ అవసరమైన సమాచారాన్ని కూడా అందిస్తారని కోర్టుకు తెలిపారు. ఈ సూచనల్ని ఏఏఐబీ సమీక్షిస్తుందని, విచారణ సమయంలో అవసరమైతే వాటిని పరిశీలిస్తుందన్నారు. ప్రమాదానికి సంబంధించి నాలుగు సిమ్యులేషన్ టెస్టులు పూర్తయ్యాయని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఇంతకుముందు ఇదే అంశంపై ఏఏఐబీ కూడా కోర్టుకు కొన్ని కీలక వివరాలు సమర్పించింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్స్, విమానం ఎగిరేటప్పుడు పైలట్లకు సంబంధించిన ఫొటోల్ని బహిరంగంగా వెల్లడించడం కుదరదని కోర్టుకు తెలిపింది.తాజా పరిస్థితికి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలో విమాన ప్రమాదంపై తుది నివేదికను కోర్టుకు సమర్పిస్తామని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేసు విచారణను సుప్రీంకోర్టు అక్టోబర్ 13కు వాయిదా వేసింది. గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 అనే ఏఐ171 విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ విమానం కూలిన ఘటనలో250మందికిపైగామరణించారు.

# వాళ్లు ఇండియాలాగే మాకు శత్రువులు పీవోకేలో

## ఆందోళనకారుల్ని కాల్చి చంపడంపై పాక్ మంత్రి వ్యాఖ్యలు



**పాకిస్తాన్:** పీవోకే (పాక్ ఆక్రమిత కాశ్మీర్)లో ఆందోళనలు చేస్తున్న ఉద్యమకారుల్ని కాల్చి చంపడాన్ని పాక్ ప్రభుత్వం సమర్థించుకుంది. ఆందోళనకారులు ఇండియాలాగే తమ దేశానికి శత్రువులు వంటి వారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా అసిఫ్ వ్యాఖ్యానించాడు. పీవోకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. జూన్ 5 నుంచి ఈ ఆందోళనలు సాగుతున్నాయి. పాక్ ప్రభుత్వం నుంచి విముక్తి, స్వతంత్రం కావాలని వారు డిమాండ్ చేస్తున్నా రు. లేదా తమ ఇతర డిమాండ్లు అయినా అంగీకరించాలని కోరుతున్నారు.ఈ ఆందోళనలు సోమవారం, మంగళవారం తీవ్రస్థాయికి చేరాయి. రావల్‌కోట్‌లో వేలాది మంది ఆందోళన చేస్తుండగా.. పాక్ భద్రతా బలగాలు వారిపై దారుణ చర్యకు దిగాయి. ఆందోళనకారులపై జరిపిన కాల్పుల్లో రెండు రోజుల్లోనే 25 మంది వరకు మరణించినట్లు సమాచారం. ఇటీవలి ఆందోళనలు ప్రారంభమైనప్పటి నుంచి 80 మందికిపైగా పీవోకే ప్రజలు మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. మంగళవారం కూడా పాక్ పోలీసులు దాడులు జరిపారు. మీర్పూర్‌లో జరిపిన కాల్పుల్లో దాదాపు 20 మంది ఉద్యమకారులు మరణించినట్లు సమాచారం. ఈ అంశంపై పాక్ మంత్రి ఖవాజా అసిఫ్ స్పందించాడు. ఈ ఆందోళనకారులు పాకిస్తాన్‌కు ఇండియాలాగే శత్రువులు అంటూ వ్యాఖ్యానించాడు. పాక్ చర్యను అక్కడి ఆందోళనకారులు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు.

తమ ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం తమపై హింసకు పాల్పడుతోందని విమర్శిస్తున్నారు. అయినప్పటికీ జాతీయ, అంతర్జాతీయ మీడియా మౌనంగా ఉండటాన్ని వారు తప్పుబడుతున్నారు. తమ వీధులన్నీ ఆందోళనకారుల మృతదేహాలతో నిండిపోయాయని ఆవేదనగా చెబుతున్నారు. గాయపడ్డవారిని తోటివారు తమ భుజాలపై మోసుకెళ్తున్న దృశ్యాలు కలవరపెడుతున్నాయి. పీవోకేలో ప్రజల్ని కాల్చి చంపడంపై భారత్ కూడా ఘాటుగా స్పందించింది. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో ప్రజల్ని కాల్చి చంపడాన్ని ఇండియా తీవ్రంగా ఖండించింది. అమాయక ప్రజలపై క్రూరత్వానికి పాల్పడటాన్ని తప్పుబట్టింది.

# సైబర్ నేరగాడిగా తేలితే ఉరే

## మయన్మార్ సర్కారు కీలక ముందడుగు



**మయన్మార్:** సైబర్ మోసాల ను అరికట్టడానికి మయన్మార్ సర్కారు కీలక ముందడుగు వేసింది. సైబర్ నేరం కేసుల్లో దోషులుగా తేలిన వారికి మరణశిక్ష విధించేలా రూపొందించిన ఆన్‌లైన్ మోసాల నిరోధక బిల్లు ను ఆ దేశ చట్టసభ ఆమోదించింది. సైబర్ నేరగాళ్లు బాధితులను నిర్బంధించినా, హింసించినా కొత్త చట్టం కింద వారిపై చర్యలు తీసుకోనున్నట్లు పార్లమెంట్ స్పీకర్ ఆంగ్ లిన్ డ్వే నిందితులకు జీవితఖైదు విధిస్తామని, సైబం నేరాలవల్ల ఇతరుల మరణానికి కారణమైన వారికి మరణశిక్ష విధిస్తామని ఆంగ్ లిన్ అన్నారు. కొందరు సైబర్ నేరగాళ్లు ఉద్యోగాల పేరుతో విదేశాలలోని విద్యార్థులను మయన్మార్‌కు రప్పిస్తున్నారని, అనంతరం వారిని బెదిరించి సైబర్ నేరగాళ్లుగా మారుస్తున్నారని, ఈ మేరకు అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. సోషల్ మీడియా ప్రకటనలు చూసి.. సింగపూర్‌లో ఐటీ ఉద్యోగాల కోసం వెళ్లిన తెలుగు రాష్ట్రాల యువత అక్కడి సైబర్ ముఠాల వలలో చిక్కుకుపోయిన ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చిందిసింగపూర్‌కు తీసుకువెళ్తామని చెప్పి దాదాపు 100 మంది తెలుగు విద్యార్థులను సైబర్ నేరగాళ్లు మయన్మార్‌కు తరలించారు. అనంతరం వారి పాస్‌పోర్ట్‌లు, ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్న సైబర్ ముఠా వారిని నిర్బంధించింది. సైబర్ నేరాలు చేయాలని బలవంతపెట్టింది. ఈ విషయాన్ని బాధితులు ఫోన్‌లో తమ కుటుంబసభ్యులకు తెలియజేయడంతో.. వారు జూలై 17న కేంద్ర విదేశాంగ శాఖకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. వారిని స్వదేశానికి తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఫ్రాన్స్ స్పెయిన్ సరిహద్దుల్లో కార్చిచ్చు విధ్వంసం

## నవంబర్ మొదటి వారంలోపు ఆర్పడం సాధ్యం కాదట



**ఫ్రాన్స్ :** ఫ్రాన్స్ స్పెయిన్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఫ్రాన్స్‌లో 420 చదరపు కిలోమీటర్లకుపైగా.. స్పెయిన్‌లో 1,25,000 ఎకరాలకుపైగా అటవీ ప్రాంతం అగ్నికి ఆహుతైంది. గిరాండ్ ప్రాంతంలో కోట్ల విలువచేసే 240కి పైగా విలాసవంతమైన ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ఫ్రాన్స్‌లో ఈ భారీ కార్చిచ్చు నవంబర్ మొదటి వారం వరకు కొనసాగవచ్చని యూరోపియన్ యూనియన్ అధికారులు హెచ్చరించారు.ఐరోపాలో అగ్నికీలల వల్ల ఈ ఏడాది అత్యంత ఘోరమైన సంవత్సరాలలో ఒకటిగా నిలిచిపోతుందన్నారు. ఈ వారం ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతుండటంతో ఫ్రాన్స్, స్పెయిన్, గ్రీస్‌లలో కార్చిచ్చుల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. శుక్రవారం సాయంత్రం ఫ్రాన్స్, స్పెయిన్ సరిహద్దుల్లో ప్రారంభమైన ఈ అగ్నికీలలు పలు నగరాలకు వేగంగా వ్యాపిస్తున్నాయి. దాంతో ఫ్రాన్స్‌పై భారీ పొగ మేఘాలు కమ్ముకున్నాయి. దాంతో వీటిని ఆర్పడం సవాలుగా మారింది.కార్చిచ్చును ఎదుర్కోవడానికి యూరోపియన్ కమిషన్ సమన్వయంతో ఫ్రాన్స్‌కు ఏడు అగ్నిమాపక విమానాలు, నాలుగు హెలికాప్టర్లు, స్పెయిన్‌కు ఆరు విమానాలు, మూడు అగ్నిమాపక బృందాలను పంపారు. భారీ గాలులు, ఉరుములు, మెరుపులతో ఇవి అగ్ని సుడిగుండాలుగా మారే ప్రమాదముందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు. మంటలు వేగంగా వ్యాపిస్తుండడంతో ఫ్రాన్స్‌లో సుమారు రెండు లక్షల మంది, స్పెయిన్‌లో లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.అడవుల్లోని జంతువులు మంటల వేడిని తాళలేక రోడ్లపైకి పరుగులు తీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెంపుడు జంతువులను కూడా ప్రజలు బయటకు వదిలేస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో పరిస్థితులు మరింత కఠినంగా ఉంటాయని, వీటిని కలిసికట్టుగా ఎదుర్కోవాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. అగ్ని కీలలు ఆర్పడానికి వేలమంది సిబ్బంది పని చేస్తున్నారని.. వందల సంఖ్యలో హెలి కాప్టర్లతో నీళ్లు వెదజల్లుతున్నారని తెలిపారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రజలు గాలి కాలుష్యం ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

బుధవారం,
జూలై 29 2026
TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
జర్నలిస్టు
MANCHITANAM JOURNALIST DAILY



# పిల్లల్లో ఊబకాయం బరువు పెరగకుండా ఉండాలంటే ఇలా చేయండి

ఇటీవల పిల్లల జీవనశైలిలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు ఎక్కువ సమయం బయట ఆడుకునే పిల్లలు.. ఇప్పుడు మొబైల్ ఫోన్లు, టీవీలు, వీడియో గేమ్స్‌కే పరిమితమవుతున్నారు. శారీరక శ్రమ తగ్గిపోవడంతో పాటు ఫాస్ట్‌ఫుడ్, ప్యాకెట్ స్నాక్స్, చక్కెర పానీయాల వినియోగం పెరగడం వల్ల చిన్న వయసులోనే అధిక బరువు సమస్య వేధిస్తోంది. పిల్లల్లో ఊబకాయం కేవలం రూపానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. భవిష్యత్తులో మధుమేహం, అధిక రక్తపోటు, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులు, మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారం, మంచి జీవనశైలి అలవాటు చేయడం చాలా ముఖ్యం.




### రోజూ వ్యాయామం చేయించాలి

పిల్లలు రోజూ కనీసం గంటసేపు రన్నింగ్, సైక్లింగ్, ఈత, ఆటలు లేదా ఇతర శారీరక కార్యకలాపాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. దీంతో అదనపు కేలరీలు కరిగి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### చక్కెర పానీయాలకు దూరంగా ఉంచాలి

కూల్‌డ్రింక్స్, ప్యాకెట్ జ్యూస్‌లు, ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా నీరు, పాలు, మజ్జిగ లేదా ఇంట్లో తయారుచేసిన ఆరోగ్యకరమైన పానీయాలు ఇవ్వడం మంచిది.

### ఇంట్లో తయారుచేసిన ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి

పిజ్జా, బర్గర్, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ వంటి జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారుచేసిన పోషకాహారాన్ని అందించాలి. ఇందులో పిల్లలకు అవసరమైన అన్ని పోషకాలు సమతుల్యంగా లభిస్తాయి.

### స్క్రీన్ టైమ్ తగ్గించాలి

మొబైల్, టీవీ వినియోగాన్ని పరిమితం చేయాలి. ఎక్కువసేపు స్క్రీన్ ముందు గడపడం వల్ల శారీరక శ్రమ తగ్గి బరువు పెరిగే అవకాశం ఉంటుంది.

### తగినంత నిద్ర అవసరం

పిల్లల ఎదుగుదల, హార్మోన్ల సమతుల్యత కోసం వారి వయసుకు తగినంత నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగా లేకపోతే ఆకలి పెరిగి ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది. పిల్లల ఆహారంలో తప్పనిసరిగా ఉండాల్సినవి

తాజా పండ్లు
ఆకుకూరలు, కూరగాయలు
తృణధాన్యాలు (మిల్లెట్స్), సంపూర్ణ ధాన్యాలు
పప్పుధాన్యాలు
పాలు, పెరుగు, పనీర్
గుడ్లు
చేపలు, చికెన్ (తినేవారికి)
డ్రై ఫ్రూట్స్, గింజలు

అలాగే చక్కెర, ఉప్పు, నూనె ఎక్కువగా ఉండే ఆహారాన్ని పరిమితంగానే ఇవ్వాలి. తల్లిదండ్రులు గుర్తుంచుకోవాల్సిన విషయాలుపిల్లలకు నిజంగా ఆకలి వేసినప్పుడే ఆహారం ఇవ్వాలి. టీవీ చూస్తూ లేదా మొబైల్ ఉపయోగిస్తూ భోజనం చేసే అలవాటు మాన్పించాలి. ఇంట్లో అందరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే పిల్లలు కూడా అదే అలవాటు చేసుకుంటారు.

పిల్లల బరువును ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

# నిత్యం సైక్లింగ్‌తో ఆరోగ్య ప్రయోజనాలు మెండు



ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం అత్యంత ప్రధానం. అలాంటి వాటిలో సైక్లింగ్ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూడు పదులు నిండక ముందే కీళ్ల నొప్పులు, కాసింత నడుస్తారో లేదో ఆయాసం, మూడ డుగులు వేయక ముందే మోకాళ్ల నొప్పులు ఇలా అనేక రకాల సమస్యలతో సతమతమయ్యే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతుంది. ఇందుకు ప్రధాన కారణం గా ఒంటికి సరైన వ్యాయామం లేక పోవడమే కాకుండా చీటికి మాటికి వాహనాలను వినియోగించడం, కూర గాయలను కొనాలన్నా, పాల ప్యాకెట్ తేవాలన్నా అఖరికి ప్లే గ్రౌండ్‌కు వెళ్లాలన్నా బైక్‌తో వెళ్లాల్సిందే. వ్యాయామానికి ఉపకరించే ఎలాంటి ఖర్చులేని పేదోడి వాహనం సైకిళ్లను తొక్కే వారి సంఖ్య ఏటే టా తగ్గిపోతుంది. వాహనాలను విని యోగించే వారి సంఖ్య మాత్రం పెరిగిపోతూ వాతావరణం కాలష్యమవుతుంది. దీంతో పలు రకాల అనారోగ్య సమస్యలతో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సైకిల్‌ను వాడితే ఆరోగ్యం ఖర్చు లేకుండా పొదుపుతో పాటు పర్యావరణ హితులుగా నిలిచే అవకాశం ఉంటుంది.

### ఆరోగ్యానికి మేలు...

సైకిల్ తొక్కడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు సైకిల్ వినియోగంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాయి. సైకిల్ తొక్కడంతో గంటకు సుమారు 300 కేలరీల శక్తి ఖర్చవుతుంది. తద్వారా శరీరంలో కొవ్వు పేరు కోకుండా ఉపయోగపడుతుంది. స్థూలకాయులకు ఇది మంచి వ్యాయామంగా పనిచేస్తుంది. ప్రతి వందలో పది నుంచి 15 మంది వరకు ఊబకాయంతో బాధపడుతున్నారు అయితే వీరంతా చీటికి మాటికి మోటారు వాహనాలను వినియోగిస్తున్న వారే కావడం గమనార్హం. ఇలాం టి వారు సైకిల్ తొక్కడం వల్ల కొవ్వు తగ్గించుకుని ఆరోగ్యంగా ఉంటారు. నిత్యం సైకిళ్ల సవారీ చేయడంతో పాటు గుండె, ఊపిరి తిత్తులు, నాడీ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. మామూలు వాటి కంటే సైకిల్ తొక్కేవారు చురుగ్గా కనిపిస్తుంటారు. ప్రతి రోజు ఉద యం కొద్దిసేపు సైక్లింగ్ చేయడం వల్ల హృదయ సంబంధిత సమ స్యలు దూరమవుతాయని గుండె వైద్య నిపుణులు చెబుతున్నారు.


### అనారోగ్య సమస్యలకు చెక్

సైకిల్ ఎలాంటి ఇంధన ఖర్చు అవసరం లేని వాహనం. కాలంతో పాటు పరిగెడుతున్న ఈనాటి పరిస్థితుల్లో మోటారు వాహనాల వినియోగం పెరుగుపోతుంది. ద్వి చక్రవాహనాల వినియోగంతో పనులు సులువుగా అయిపోవడమే కాకుండా ఎలాంటి శ్రమ లేకుండా పని పూర్తి చేయచ్చనే భావన నేటి తరంలో అధికమైంది. రెండు దశాబ్దాల క్రితం ఆరోగ్య ప్రదాయినిగా నిలిచిన సైకిల్‌ను ఇప్పుడు చాలా మంది చులకనగా చూస్తున్నారు. సైకిల్ వినియోగించేవారి సంఖ్య తగ్గిపోతుంది. సైకిల్ వాడకంతో అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. మధుమేహం వ్యాధి గ్రస్థులు సైకిల్ తొక్కడం వల్ల షుగర్ అదుపులో ఉం టుంది. దీంతో ఖరీదైన పెట్రోలు వాడకం తగ్గించుకునే పొదుపు మంత్రంతో విదేశీ మారక ద్రవ్యాన్ని సైతం మిగిల్చిన వారమవుతాం.

### పలు రకాల ప్రయోజనాలు

సైకిల్ వినియోగంతో పలు రకాల ప్రయోజనాలు చే కూరుతాయి. పర్యావరణానికి మేలు జరుగుతుంది. మోటారు వాహనాల వినియోగం తగ్గించడంతో పాటు ఇంధన వినియోగాన్ని అదుపులో పెట్టు కోవచ్చు. ఏ వాహనంలో కూడా వందశాతం ఇంధనాన్ని వినియోగించుకునే పరిస్థితులు ఉండవు. సరాసరి రెండోవంతు గాలిలో కలిసి పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతుంది. దీంతో వాహనాల నుంచి వెలువడే పొగతో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇలాంటి పరిస్థి తుల్లో సైకిలను వినియోగిస్తే ఎలాంటి సమస్యలు ఉండకపోవడమే కాకుండా ఆర్థిక భారాన్ని నియంత్రించే వీలుంటుంది. అనేక దేశాల్లో సైకిల్ వినియో గం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కొంత మంది పర్యావరణ హితులు వేల కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర అవగాహన కల్పిస్తుండడం విశేషం.

# కాలుష్య కాటు కాలేయానికి చేటు




కాలేయాన్ని పీల్చి పిప్పి చేసే అత్యంత ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్ 'హెపటైటిస్'. ప్రారంభంలోనే దీనిని గుర్తించకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. శరీరంలోకి ప్రవేశించినా ఎలాంటి లక్షణాలు చూపించకుండా లోలోపలే కాలేయాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి వైద్యులు దీనిని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. ప్రధానంగా హెపటైటిస్–బీ, హెపటైటిస్–సీ వైరస్ ఎక్కువ మందిపై దాడి చేస్తున్నాయి. మన దేశంలో హెపటైటిస్–బీతో 3.4 శాతం, హెపటైటిస్–సీతో ఒక శాతం మంది బాధపడుతుండగా.. ఒక శాతం మంది గర్భిణులు కూడా ఈ ఇన్ఫెక్షన్ బారిన పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కాలేయ సంబంధిత వ్యాధులు, లివర్ క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా దాదాపు 13 లక్షల మంది మరణిస్తున్నారు. 2030 నాటికి వైరల్ హెపటైటిస్‌ను ప్రజారోగ్య సమస్య జాబితా నుంచి నిర్మూలించడమే లక్ష్యంగా అంతరాజతీయ చర్యలు కొనసాగుతున్నాయి. హెపటైటిస్–బీ వైరసను కనుగొన్న బ్లంబర్గ్ జయంతిని పురస్కరించుకుని జూలై 28న 'వరల్డ్ హెపటైటిస్ డే' నిర్వహిస్తున్నారు

### బయటపడని ప్రారంభ లక్షణాలు

వ్యాధి వ్యాపించిన ప్రారంభంలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు ఉండవు. అలసట, ఆకలి మందగించడం, వికారం, కడుపులో అసౌకర్యం వంటి చిన్నచిన్న సమస్యలను చాలా మంది సాదాసీదాగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. కానీ కామెర్లు, కడుపు ఉబ్బరం, హఠాత్తుగా బరువు తగ్గడం వంటి లక్షణాలు బయటపడేసరికి వ్యాధి ముదిరిపోతుంది.

### ఐదు రకాల ఇన్ఫెక్షన్లు

హెపటైటిస్–ఏ, బీ, సీ, డీ, ఈ అని ఐదు రకాల ఇన్ఫెక్షన్లు కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి.

హెపటైటిస్–ఏ, ఈ : ఇవి కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం ద్వారా సోకుతాయి. కామెర్ల లక్షణాలు కనిపిస్తాయి.

హెపటైటిస్–బీ, డీ : బాధితుల రక్తం, శరీర ద్రవాల ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయి. రక్తం చుక్కలు ఎండిపోయినా ఈ వైరస్ వారం రోజుల పాటు బతికే ఉంటుంది.

హెపటైటిస్–సీ : సరిగ్గా స్టెరిలైజ్ చేయని వైద్య పరికరాలు, ఒకరు వాడిన నీడిల్స్ వాడటం వల్ల సోకుతుంది.

హెపటైటిస్–బీ, సీలను నిర్లక్ష్యం చ్తస్త 'లివర్ సిర్రోసస'కు దారితీస్తుంది.

### క్రమంగా కాలేయ పరీక్షలు చేయించాలి

ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా కాలేయంపై పడుతున్న ఒత్తిడిని ముందే పసిగట్టేందుకు 'లివర్ స్క్రీనింగ్' చేయించుకోవాలి. లివర్ ఫంక్షన్ టెస్ట్ ద్వారా కాలే యంలోని ఎంజైమ్‌లు, ప్రొటీన్ల వివరాలను తెలుసుకోవచ్చు. ఊబకాయం, మధుమేహం, ఫ్యాటీ లివర్ ఉన్నవారు, సప్లిమెంట్లు వాడేవారు, కుటుంబంలో లివర్ వ్యాధుల చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా ఈ పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ క్లినికల్ ట్రాన్స్‌ప్లాంట్ హెపటాలజిస్టు, స్టార్ ఆస్పత్రి

### బిడ్డ పుట్టగానే వ్యాక్సిన్ వేయించాలి

హెపటైటిస్–బీ నుంచి రక్షణ పొందేందుకు టీకా ఒక సురక్షితమైన ఆయుధం. బిడ్డ పుట్టిన వెంటనే మొదటి టీకా వేయించి, ఆ తర్వాత షెడ్యూల్ ప్రకారం అన్ని డోసులు పూర్తి చేయాలి. గతంలో వ్యాక్సిన్ తీసుకోని పెద్దలు, డయాలసిస్ రోగులు కూడా టీకా వేయించుకోవాలి. డాక్టర్ కె. బాల మురళీకృష్ణ, సీనియర్ హెపటాలజిస్ట్, కిమ్స్ ఆస్పత్రి

### చిన్న పొరపాట్లే పెద్ద ముప్పు

వ్యాధి ముదిరి సిర్రోసిస్, కాలేయ వైఫల్యం లేదా క్యాన్సర్ బారిన పడ్డాకే చాలామంది ఆస్పత్రికి వస్తున్నారు.

కాలేయ సమస్యలు కేవలం మద్యం లేదా ఫ్యాటీ లివర్ వల్లే వస్తాయని భావించడం పొరపాటు. మల వ్యర్థాలు కలిసిన తాగునీటి వల్ల హెపటైటిస–ఏ వస్తుంది. ఒకరు వాడిన ఇంజెక్షన్లు, టూత్ బ్రష్, షేవింగ్ బ్లేడ్లు మరొకరు వాడొద్దు.

# కోడిగుడ్లలో అసలు ఏయే పోషకాలు ఉంటాయి వాటితో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి



గుడ్లు అత్యంత పోషకవిలువలు కలిగిన ఆహారాల్లో ఒకటిగా గుర్తింపు పొందాయి. ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి భోజనం వరకు అనేక రకాల వంటకాల్లో వీటిని ఉపయోగిస్తారు. అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉండే గుడ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. రోజువారీ ఆహారంలో పరిమిత మోతాదులో గుడ్లను చేర్చడం వల్ల కండరాల ఆరోగ్యం నుంచి మెదడు పనితీరు వరకు అనేక ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుడ్లు అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం. ప్రోటీన్లు కండరాల నిర్మాణం, మరమ్మత్తు, రోగనిరోధక శక్తి పెంపు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్డులోని తెల్లసొనతోపాటు పచ్చసొనలో కూడా కండరాల అభివృద్ధికి తోడ్పడే పోషకాలు ఉంటాయి.

### సమృద్ధిగా విటమిన్ డి..

ఎముకల ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ డి గుడ్లలో సమృద్ధిగా లభిస్తుంది. అలాగే ఫాస్పరస్ కూడా ఉండటం వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా ఉండేందుకు అవసరమైన పోషణ లభిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు, కోలిన్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు, నాడీ వ్యవస్థ పనితీరుకు మేలు చేస్తాయి. కోలిన్ జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయప డుతుంది. ప్రోటీన్ రోజంతా మానసిక చురుకుదనాన్ని కొనసాగించేందుకు దోహదం చేస్తుంది. గుడ్లలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వయసు పెరుగుతున్న కొద్దీ వచ్చే కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఇవి సహాయపడతాయి. అలాగే ట్రిప్టోఫాన్, టైరోసిన్ వంటి అమినో ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా గుడ్లు మంచి ఎంపికగా ఉంటాయి. ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల అవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండి, అధికంగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. కూరగాయలతో చేసిన ఆమ్లెట్, ఉడకించిన గుడ్లు లేదా ఇతర ఆరోగ్యకరమైన గుడ్ల వంటకాలు బరువు నియంత్రణకు ఉపయోగపడతాయి.

### బరువు తగ్గే ప్రయత్నంలో ఉంటే..

గుడ్లలోని ప్రోటీన్లు జీర్ణక్రియ సమయంలో శరీరంలో జీవక్రియలను ప్రభావితం చేసే పెప్టైడ్లుగా మారతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి జీవక్రియను చురుకుగా ఉంచడంలో, అలాగే కొలెస్ట్రాల్ శోషణను తగ్గించడంలో కొంతవరకు సహాయపడే అవకాశం ఉందని పరిశోధనలు పేర్కొంటున్నాయి. గుడ్లు తక్కువ కేలరీలు కలిగిన ఆహారం కూడా. ఒక పెద్ద గుడ్డులో సుమారు 78 కేలరీలు మాత్రమే ఉంటాయి. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు పచ్చసొనను పరిమితం చేసి, అవసరాన్ని బట్టి తెల్లసొనను తీసుకోవచ్చు. గుడ్లలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ, అవి మంచి నాణ్యత కలిగిన ప్రోటీన్‌ను అందించే ఆహారం. తాజా పరిశోధనల ప్రకారం చాలా మంది ఆరోగ్యవంతులలో పరిమిత మోతాదులో గుడ్లు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ (ఎబూ) స్థాయిలు పెరగడానికి దోహదపడుతుంది. అయితే ఇప్పటికే అధిక కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు గుడ్ల వినియోగంపై వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. సమతుల్య ఆహారంలో భాగంగా సరైన మోతాదులో గుడ్లను చేర్చడం ద్వారా శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి.

అయితే ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, వయసు, జీవనశైలిని బట్టి గుడ్ల వినియోగాన్ని నిర్ణయించడం ఉత్తమం.

# క్యాబేజీ బోండా

### కావలసిన పదార్థాలు

క్యాబేజీ : చిన్నది ఒకటి
పచ్చిమిరపకాయలు: నాలుగు
కొత్తిమీర: పెద్ద కట్ట
కరివేపాకు: నాలుగు రెబ్బలు
బియ్యప్పిండి: కప్పు
శనగపిండి: ముప్పావు కప్పు
జీలకర్ర: టీ స్పూను
ఉప్పు: తగినంత
నూనె: పావు లీటరు

### తయారు చేసే విధానం

ముందుగా క్యాబేజీని కాస్త పెద్ద ముక్కలుగా అంటే అరంగుళం చొప్పున క్యూబ్ తరహాలో తరుక్కోవాలి. అవి సుమారు రెండు, రెండున్నర కప్పుల ముక్కలు వచ్చేలా చూసుకోవాలి. పచ్చిమిరపకాయలను సన్నగా, పొడుగ్గా తరగాలి. కొత్తిమీరను సన్నగా తరుక్కోవాలి.



ఇది కనీసం పావుకప్పు రావాలి. ఇప్పుడు క్యాబేజీ ముక్కల్ని ఒక గిన్నెలోకి తీసుకుని అందు లో శనగపిండి, బియ్యప్పిండి, జీలకర్ర, కొద్దిగా ఉప్పు, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేయాలి. మిశ్రమానికి తగినంత ఉప్పు చల్లాలి. కరివేపాకునీ జోడించాలి. ఇప్పుడు పైన నీళ్లు చల్లి ఈ మిశ్రమాన్ని ముద్దగా కలుపుకోవాలి. పిండి జారుడుగా కాకుండా, కాస్త గట్టిగానే ఉండనివ్వాలి. ఇప్పుడు వీటిని చిన్న చిన్న గుండ్రటి ఉండలుగా చేసి నూనెలో వేయిస్తే కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

# సముద్ర ఆహారాలు ను తరచూ తినడం మంచిదే కానీ ఈ జాగ్రత్తలు తప్పనిసరి

సముద్ర ఆహారాలు (సీ ఫుడ్) ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చాలా మంది భావిస్తారు. చేపలు, రొయ్యలు, పీతలు, ఆయిస్టర్లు వంటి సముద్ర ఆహారాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, డీహెచ్ఏ, అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి గుండె, మెదడు ఆరోగ్యానికి మేలు చేయడంలో సహాయపడతాయి. అయితే వీటిని తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు కూడా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. సముద్ర ఆహారాలు పోషకవిలువలతో నిండి ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో హానికరమైన లోహాలు, కాలుష్య కారకాలు కూడా వీటిలో చేరే అవకాశం ఉంటుంది. సముద్రాలు, నదులు పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన కాలుష్యానికి గురికావడం వల్ల చేపలు, ఇతర సముద్ర జీవుల్లో కొన్ని విషపదార్థాలు పేరుకుపోతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

### అధికంగా కాలుష్య కారకాలు..

ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ పర్‌స్పెక్టివ్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. కొన్ని రకాల సముద్ర ఆహారాల్లో మిథైల్ మెర్క్యురీతోపాటు పర్సిస్టెంట్ ఆర్గానిక్ పొల్యూటెంట్స్ వంటి కాలుష్య కారకాలు ఉండే అవకాశం ఉంటుంది. ఇవి అధిక మోతాదులో శరీరంలో చేరితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మిథైల్ మెర్క్యురీతోపాటు సీసం (లెడ్), మాంగనీస్, క్రోమియం, క్యాడ్మియం, ఆర్సెనిక్ వంటి లోహాల ఆనవాళ్లు కూడా కొన్ని సముద్ర ఆహారాల్లో కనిపిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి ఎక్కువ కాలం శరీరంలో పేరుకుపోతే ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం అధిక స్థాయిలో మెర్క్యురీకి గురికావడం వల్ల రోగనిరోధక వ్యవస్థ పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మహిళల్లో ఆటో ఇమ్యూన్ వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధుల్లో శరీర రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యకరమైన కణాలపైనే దాడి చేయడం ప్రారంభిస్తుంది. దీని వల్ల ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, లూపస్, షోగ్రెన్ సింక్రోమ్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, మల్టిపుల్ స్కెరోసిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

### అలాంటి ఆహారం తీసుకుంటే ప్రమాదమే..

పారిశ్రామిక కార్యకలాపాల వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే మెర్క్యురీ నీటిలో కలిసిపోవడంతో చేపలు, షెల్‌ఫిష్‌లో అది పేరుకుపోయే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. చేపలు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అనేక అధ్యయనాలు సూచించినప్పటికీ, అధిక స్థాయిలో కాలుష్య కారకాలు ఉన్న చేపలను తరచూ తీసుకుంటే ఆ ప్రయోజనాలు తగ్గిపోయే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లలు సముద్ర ఆహారం తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. అధిక మెర్క్యురీ ఉన్న చేపలను తరచూ తీసుకోవడం వల్ల గర్భంలోని శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుందని పరిశోధనలు పేర్కొంటున్నాయి. సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# తండ్రి అడుగుజాడల్లో క్రికెటర్‌గా 33 ఏళ్లకు సెలెక్టర్ల దృష్టిలో



ఈమధ్య భారత సెలెక్టర్లు కుర్రాళ్లకు వరసగా అవకాశాలిస్తున్నారు. ప్రతిభకు పట్టం కడుతూ అంతర్జాతీయ క్రికెట్ కలను సాకారం చేస్తున్నారు. తాజాగా శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ఎంపికైన సరాన్ష్ జైన్ ఇందుకు తాజా ఉదాహరణ. ఆల్‌రౌండరైన అతడు సెలెక్టర్ల పిలుపుకోసం ఏళ్లుగా ఎదురుచూశాడు. ఎట్టకేలకు 33 ఏళ్ల వయసులో లంక పర్యటనతో అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. దేశవాళీలో నిలకడగా రాణిస్తున్న సరాన్ష్.. మాజీ క్రికెటరైన తన తండ్రి సుబోధ్ జైన్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ స్థాయికి చేరుకున్నాడు. శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు మంగళవారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అందుబాటులో లేకపోవడంతో.. అతడి బదులు మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు అవకాశమిచ్చారు. అతడి తండ్రి సుబోధ్ జైన్ మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్. తండ్రిని స్ఫూర్తిగా తీసుకున్న సరాన్ష్.. ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. మధ్యప్రదేశ్ తరఫున ఇరగదీస్తున్న ఈ 33 ఏళ్ల ఆల్‌రౌండర్ శ్రీలంక సిరీస్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నాడు.

## అప్పుడు తండ్రి ఇప్పుడు కొడుకు కామన్‌వెల్త్ గేమ్స్‌లో విజయనగరం కుర్రాడికి రజతం



సరిగ్గా పదహారేళ్ల క్రితం ఢిల్లీ లో కామన్వెల్త్ పోడియం పై తండ్రి జాతీయ జెండాను రెపరెపలాడించారు. ఇప్పుడు గ్లాస్గో వేదికగా అతడి కొడుకు వెండి పతకాన్ని ముద్దాడాడు. అతడే ఆంధ్రప్రదేశ్ కు చెందిన వల్లూరి అజయ్ బాబు . సోమవారం రాత్రి జరిగిన వెయి ట్‌లిఫ్టింగ్ పోటీల్లో 79 కేజీల విభాగంలో రెండో స్థానంలో నిలిచాడు. విజయనగరం జిల్లా కొండవెలగాడ గ్రామానికి చెందిన 21 ఏళ్ల అజయ్ మొత్తంగా 330 కిలోల (స్నాచ్ సెక్షన్‌లో 149 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ సెక్షన్‌లో 181 కిలోలు) బరువు ఎత్తాడు. ఫైనల్లో మలేసియాకు చెందిన హిదాయత్ మహమ్మద్ ఒక కేజీ అదనంగా ఎత్తి స్వర్ణాన్ని ఎగరేసుకుపోయాడు. ఇంగ్లాండ్‌కు చెందిన క్రిస్ ముర్రే (325 కేజీలు) కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అజయ్ బాబు సాధించిన పతకంతో ఈ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో భారత్ ఖాతాలో ఆరు పతకాలు చేరినట్లయింది.

అజయ్ తండ్రి వల్లూరి శ్రీనివాసరావు కూడా వెయిట్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధి ంచారు. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో 56 కేజీల విభాగంలో కాంస్య పత కాన్ని సాధించడంతో ఆయన గ్రామం పేరు నాడు అంతర్జాతీయ వేదికపై మారుమోగింది. నేడు ఆయన కుమారుడు సత్తా చాటాడు.

# శ్రీలంకతో టెస్టు సిరీస్ జట్టులోకి రవీంద్ర జడేజా



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. టీమిండియాలోకి ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా వచ్చేశాడు. మళ్లీ అతనికి జట్టులో స్థానం కల్పించారు. శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌కు శుభమన్ గిల్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నాడు. వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ ఉన్నాడు. మిగితా ప్లేయర్లలో యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సారాన్ష్ జైన్ ఉన్నారు. అయితే ఫిట్‌నెస్ ఆధారంగా సాయి సుదర్శన్, జస్ప్రీత్ బుమ్రాలను తుది జట్టులోకి తీసుకుంటారు. బీసీసీకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇచ్చే రిపోర్టు ఆధారంగా ఆ ఇద్దరిపై తుది నిర్ణయం ఉంటుంది. తొలి టెస్టుకు వాషింగ్టన్ సుందర్ సెలెక్షన్‌కు అందుబాటులో లేడు. ఇక ఆగస్టు 7వ తేదీన కొలంబోలో భారత జట్టు నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనున్నది. ఆగస్టు 15 నుంచి గాలేలో తొలి టెస్టు, 23వ తేదీ నుంచి కొలంబోలో రెండో టెస్టు ప్రారంభంకానున్నది.

## అభిషేక్ శర్మ విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాలి కృష్ణమాచారి శ్రీకాంత్



ఇటీవలి కాలంలో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ వరుస వైఫల్యాల నేపథ్యంలో అతడిని తుది జట్టు నుంచి పక్కన పెట్టాలని భారత మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ సెలెక్టర్లకు సూచించారు. అలాగే వరల్డ్ కప్‌హీరో సంజూ శాంసన్‌కు మళ్లీ జాతీయ జట్టులో అవకాశం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అభిషేక్ శర్మ తన చివరి 10 ఇన్నింగ్స్‌లలో ఒకే ఒక్క అర్ధశతకంతో కేవలం 191 పరుగులు మాత్రమే నమోదు చేశాడని గుర్తు చేశారు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ తన చివరి నాలుగు ఇన్నింగ్స్‌లలో సింగిల్ డిజిట్ స్కోర్లకే అవుటయ్యాడు. అలాగే మొన్న ముగిసిన జింబాబ్వే సిరీస్‌లో మూడు మ్యాచ్‌లలోనూ అభిషేక్ శర్మ పూర్తిగా విఫలమయ్యాడు. తన మూడు ఇన్నింగ్స్‌లలోనూ జింబాబ్వే పిచ్‌లపై ముజరంబాని బౌలింగ్‌ను ఎదుర్కోలేకపోయాడు. దీనికి ముందు ఇంగ్లాండ్, ఐర్లాండ్‌లతో జరిగిన సిరీస్‌లలో కూడా అభిషేక్ బ్యాటింగ్‌లో తన సాధారణ ఫామ్‌ను ప్రదర్శించలేకపోయాడు. టీ20 వరల్డ్ నుంచే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అభిషేక్ శర్మ బలహీనతలు ప్రత్యర్థులు పసిగడుతున్నారు. వరల్డ్ అనంతరం ఫేలవమై ఫాంతో ఇబ్బంది పడుతున్నాడని క్రిష్ తెలిపారు. ఈ నేపథ్యంలో అభిషేక్‌ను జట్టు నుంచి తప్పించే విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే సంజు సామ్సన్ త్వరలోనే భారత జట్టులోకి 100 శాతం తిరిగి వస్తాడని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ సబలెంకాతో జతకట్టనున్న జకోవిచ్

యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌లో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్, ప్రపంచ నంబర్ 1 మహిళా ప్లేయర్ అరీనా సబలెంకా జోడీగా బరిలోకి దిగనున్నారు. వీరితో పాటు పాల్గొనే 16 జోడీల జాబితాను టోర్నీ నిర్వాహకులు ప్రకటించారు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జకోవిచ్ అనుభవానికి, సబలెంకా దూకుడు ఆట జత కావడంతో ఈ జోడీ టైటిల్ ఫేవరెట్‌గా భావిస్తున్నారు.

గతేడాది ప్రవేశపెట్టిన కొత్త మిక్స్‌డ్ డబుల్స్ ఫార్మాట్‌ను యూఎస్ టెన్నిస్ అసో సియేషన్ ఈసారి కూడా కొనసాగిస్తోంది. ఆగ స్టు 25, 26 తేదీల్లో సింగిల్స్ ప్రధాన డ్రాకు ముందే ఈ పోటీలు నిర్వహించనున్నారు. విజే త జోడీకి 10 లక్షల అమెరికన్ డాలర్లు ప్రైజ్ మనీగా అందజేయనున్నారు.

# 5 మెయిడిన్లు 5 వికెట్లు పాక్‌ను దెబ్బతీసిన జస్టిన్ గ్రీవ్స్

పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో.. వెస్టిండీస్ బౌలర్ జస్టిన్ గ్రీవ్స్‌సత్తా చాటాడు. అతను వరుసగా అయిదు ఓవర్లు వేసి.. అయిదు వికెట్లు తీసుకున్నాడు. ఆ ఓవర్లలో ఒక్క పరుగు ఇవ్వకుండా మెయిడిన్స్ వేశాడు. తారౌబాలో జరుగుతున్న తొలి టెస్టులో.. పాక్ తన తొలి ఇన్నింగ్స్‌లో 282 రన్స్‌కు ఆలౌటైంది. మూడో రోజు మొత్తం 14 వికెట్లు పడ్డాయి. పాకిస్థాన్ బౌలర్ అబ్బాస్ నాలుగు వికెట్లు తీయడంతో వెస్టిండీస్ తన రెండో ఇన్నింగ్స్ ఆట ముగిసే సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 126 రన్స్ మాత్రమే చేసింది. ప్రస్తుతం వెస్టిండీస్ 155 పరుగుల ఆధిక్యంలో ఉన్నది. పాక్ బ్యాటర్ మసూద్ తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ నమోదు చేశాడు. 64 నుంచి 72 ఓవర్ల మధ్య గ్రీవ్స్ అయిదు ఓవర్లలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా 5 వికెట్లు తీసుకున్నాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అయిదు మెయిడిన్లు వేసిన అయిదు వికెట్లు తీయడంతో ఇదే తొలిసారి. గతంలో స్టువార్ట్ బ్రాడ్ ఓ సారి వరుసగా 4 ఓవర్లు వేసి 4 వికెట్లు తీసుకున్నాడు.



## కంబ్యాక్ కోసం సూర్యకుమార్ కసరత్తు కేవలం 3 గంటల్లో 1000 బంతులు ఎదుర్కొని షాక్ ఇచ్చిన స్కై

టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి తన పట్టుదలను ప్రపంచానికి చాటిచెప్పాడు. ఇటీవల జాతీయ జట్టులో చోటు కోల్పోయిన ఈ డైనమిక్ బ్యాటర్ ఏమాత్రం నిరాశ చెందకుండా తిరిగి ఫామ్‌లోకి రావడమే లక్ష్యంగా కఠిన సాధన కొనసాగిస్తున్నాడు. కేవలం మూడు గంటల వ్యవధిలోనే ఏకంగా 1000 బంతులను ఎదుర్కొని అందరినీ ఆశ్చర్యపరిచాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రపంచ క్రికెట్‌లో "మిస్టర్ 360 డిగ్రీస్"గా గుర్తింపు తెచ్చుకున్న సూర్యకుమార్ యాదవ్ గత కొంతకాలంగా బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. కీలక టోర్నీల్లో భారత జట్టుకు ఎన్నో విజయాలు అందించిన స్కై, ఇటీవల ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ వరుస వైఫల్యాలను ఎదుర్కొన్నాడు. దీంతో సెలెక్టర్లు అతడిని జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయలేదు.

సూర్య స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించిన టీమిండియా జింబాబ్వేపై సిరీస్‌ను కైవసం చేసుకోవడంతో, జట్టులోకి తిరిగి రావాలంటే తన ఆటలో గణనీయమైన మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని సూర్యకుమార్ గుర్తించాడు. అప్పటి నుంచి అతడు మరింత కసితో సాధన ప్రారంభించాడు. ముంబైలోని వసూ పరాంజపే క్రికెట్ అకాడమీలో సూర్యకుమార్ గంటల తరబడి శ్రమిస్తున్న వీడియో ఇప్పుడు నెట్టింట సంచలనంగా మారింది. ముందుగా ఫిట్‌నెస్ కోసం వేగంగా పరుగులు తీసిన ఆయన, అనంతరం నెట్స్‌లో నిరంతరంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన సూర్యకుమార్... "ఆదివారం చాలా అద్భుతంగా గడిచింది. వేగంగా పరుగులు తీశాను. మూడు గంటల్లో వెయ్యి బంతులు ఆడాను. ఇప్పుడు చాలా సంతృప్తిగా ఉంది" అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈ పోస్ట్‌కు క్షణాల్లోనే వేలాది లైక్‌లు, కామెంట్లు వచ్చాయి. "ఇదే నిజమైన అంకితభావం", "కంబ్యాక్ లోడింగ్", "స్కై మళ్లీ సూర్యుడిలా ప్రకాశిస్తాడు" అంటూ అభిమానులు కామెంట్లతో ఉత్సాహపరుస్తున్నారు. ఒకప్పుడు ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన సూర్యకుమార్ యాదవ్, ఇప్పుడు అదే స్థాయిలో తిరిగి రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఫిట్‌నెస్‌తో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌ను కూడా మెరుగుపర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు. క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఫామ్ తాత్కాలికమే అయినా క్లాస్ శాశ్వతం. సూర్యకుమార్ తన పాత టచ్ అందుకుంటే ప్రత్యర్థి బౌలర్లకు మళ్లీ చుక్కలు చూపించడం ఖాయమని వారు అభిప్రాయపడుతున్నారు.



## భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ రాజీనామా ఐపీఎల్‌లో చేరేందుకు సిద్ధం




శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. భారత పురుషుల క్రికెట్ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా ఉన్న ర్యాన్ టెన్ డస్కటే తన పదవికి రాజీనామా చేశారు. జట్టులో తాను ఆశించిన స్థాయిలో బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించకపోవడంతో తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన కొంతకాలంగా సంకేతాలు ఇస్తూ వస్తోన్న సంగతి తెలిసిందే. 'రెండేళ్ల కిందట భారత జట్టు అసిస్టెంట్ కోచ్‌గా ర్యాన్ టెన్ బాధ్యతలు చేపట్టారు. వాస్తవానికి ఫీల్డింగ్ కోచ్‌గా ఉండాలని భావించినా.. ఆ బాధ్యతలు టి.దిలీప్ కొనసాగిస్తున్నారు. దీంతో ర్యాన్ టెన్ సహాయ కోచ్‌గానే సేవలందించారు. భారత జట్టు ఫీల్డింగ్‌లోనూ దారుణ ప్రదర్శన కనబరుస్తుండటంతో దిలీప్ తన పదవిని వీడతాడని వార్తలు వచ్చాయి. కానీ అనూహ్యంగా ర్యాన్ టెన్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చకు దారి తీసింది. 2024 టీ20 ప్రపంచ కప్ విజయం అనంతరం ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తప్పుకోవడంతో భారత జట్టు కోచింగ్ సిబ్బందిలో ర్యాన్ టెన్ చేరారు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సేవలందించినప్పటికీ, ఆయనకు శాశ్వత బాధ్యతలు కేటాయించలేదు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా టీ20, వన్డే సిరీస్‌ల్లో పరాజయం పాలైన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఐపీఎల్‌లోకి ర్యాన్ టెన్!**

జాతీయ జట్టుకు వీడ్కోలు పలికిన ర్యాన్ టెన్.. ఐపీఎల్ 2027లో కోల్‌కతా నైట్ రైడర్స్ కోచింగ్ బృందంలో చేరనున్నట్లు సమాచారం. కేకేఆర్‌లో ఆయనకు మరోసారి అభిషేక్ నాయర్‌తో కలిసి పనిచేసే అవకాశం లభించనుంది. వీరిద్దరూ గతంలో కేకేఆర్‌తో పాటు భారత జట్టు సహాయక సిబ్బందిలో కూడా కలిసి పనిచేశారు. ర్యాన్ టెన్ 2012, 2014లో కేకేఆర్ తరఫున ఆటగాడిగా ఐపీఎల్ టైటిళ్లు గెలవగా, 2022లో ఫీల్డింగ్ కోచ్‌గా తిరిగి జట్టులో చేరి 2024లో మరో టైటిల్ విజయానికి భాగస్వామిగా నిలిచారు. భారత జట్టుతో ఆయన పనిచేసిన కాలంలో టీమిండియా 2025 ఆసియా కప్‌తో పాటు 2026 టీ20 ప్రపంచ కప్‌ను గెలిచింది. అయితే టెస్టు క్రికెట్‌లో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదు.

## ఫ్రాన్స్ ఫుట్‌బాల్ జట్టు కోచ్‌గా జినడిన్ జిదాన్ 2030 వరకు ఒప్పందం




ఫ్రాన్స్ జాతీయ ఫుట్‌బాల్ జట్టు కొత్త ప్రధాన కోచ్‌గా దిగ్గజ ప్లేయర్ జినడిన్ జిదాన్‌ను నియమిస్తూ ఫ్రెంచ్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధికారికంగా ప్రకటించింది. ఫిఫా ప్రపంచ కప్ 2026లో నిరాశాజనక ప్రదర్శన తర్వాత డిడియర్ డిషాంప్స్ కోచ్ పదవి నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. దీంతో అతడి స్థానాన్ని భర్తీ చేసిన జినడిన్.. నాలుగేళ్ల ఒప్పందంపై సంతకం చేశారు. 2030 ప్రపంచ కప్ వరకు ఫ్రాన్స్ కోచ్‌గా ఆయన కొనసాగనున్నారు. డిషాంప్స్ 14 ఏళ్ల కోచింగ్ హయాంలో ఫ్రాన్స్ జట్టు ఎన్నో విజయాలు సాధించింది. ఫిఫా ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో స్పెయిన్ చేతిలో చిత్తుగా ఓడింది. అనంతరం మూడో స్థానం కోసం జరిగిన పోరులో ఇంగ్లండ్ చేతిలో 6-4 తేడాతో పరాజయం పాలవ్వడంతో ఆయన కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 2021లో ప్రముఖ ఫుట్‌బాల్ క్లబ్ రియల్ మాడ్రిడ్ సీఎఫ్ కోచ్ పదవికి రాజీనామా చేసిన తర్వాత జిదాన్ మళ్లీ ఆ బాధ్యతలు చేపట్టలేదు. అయితే ఫ్రాన్స్ జట్టు కోచ్ పదవికి ఆయనే వారసుడు అంటూ చాలాకాలంగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆ ఊహాగానాలన్నింటినీ నిజం చేస్తూ ఫ్రాన్స్ ఫెడరేషన్ అధికారిక ప్రకటన చేసింది. రియల్ మాడ్రిడ్ కోచ్‌గా జిదాన్ అత్యంత విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆయన నాయకత్వంలో క్లబ్ వరుసగా మూడు సార్లు యూఈఎఫ్ఏ ఛాంపియన్స్ లీగ్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించింది. అలాగే రెండు లా లిగా, రెండు ఫిఫా క్లబ్ వరల్డ్ కప్, రెండు యూఈఎఫ్ఏ సూపర్ కప్, రెండు స్పానిష్ సూపర్ కప్ ట్రోఫీలను కూడా అందుకుంది. ఫ్రాన్స్ కోచ్‌గా జిదాన్ తొలి పరీక్ష ఈ ఏడాది జరిగే యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్‌లో ఉండనుంది. తుర్కియే, బెల్జియం, ఇటలీతో కలిసి ఉన్న గ్రూప్‌లో ఫ్రాన్స్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 25న తుర్కియేతో ఆడనుంది. అనంతరం యూరో-2028 అర్హత పోటీలకు మారింది.

## కోయంబత్తూరులో రామ్ చరణ్ ఆపరేషన్ పూర్తి
## చికిత్స అందించిన వైద్యులతో ఫొటో



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త ఒకటి బయటకు వచ్చింది. కొంతకాలంగా కుడి చేతి మణికట్టు సమస్యతో బాధపడుతున్న రామ్ చరణ్‌కు తమిళనాడులోని కోయంబత్తూరులో ఉన్న ప్రముఖ గంగా హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో వేగంగా కోలుకుంటున్నారని సమాచారం. రామ్ చరణ్‌కు నిర్వహించిన ఈ శస్త్రచికిత్సకు గంగా హాస్పిటల్ చీఫ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్. రాజశేఖరన్ నాయకత్వం వహించారు. ఆయనతో పాటు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన హ్యాండ్ అండ్ రిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ అలెహాంద్రో బాడియా, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్ మరియు వారి నిపుణుల బృందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. శస్త్రచికిత్స అనంతరం రామ్ చరణ్ తనకు చికిత్స అందించిన వైద్యులతో కలిసి దిగిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటోను చూసిన అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వైద్యుల సూచన మేరకు రామ్ చరణ్ మరికొన్ని రోజులు కోయంబత్తూరులోనే విశ్రాంతి తీసుకోనున్నారు. పూర్తిగా కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. శస్త్రచికిత్స సమయంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, రామ్ చరణ్ సతీమణి ఉపాసన కోయంబత్తూరులోనే ఉన్నారు. చరణ్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడుతున్న కుటుంబ సభ్యులు ఆయన కోలుకునే వరకు అక్కడే ఉండనున్నట్లు సమాచారం. మెగా కుటుంబం మొత్తం చరణ్‌కు అండగా నిలవడంతో పాటు అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా "గెట్ వెల్ సూన్ చరణ్" అంటూ సందేశాలు పోస్ట్ చేస్తున్నారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న వెంటనే రామ్ చరణ్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి సారించనున్నారు. దర్శకుడు సుకుమార్ తెరకెక్కించనున్న భారీ పాన్ ఇండియా చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొననున్నారు. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్--సుకుమార్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్
## బట్వారా 1947 ట్రైలర్ రిలీజ్




బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీతాన్ని అందిస్తున్నారు.

### ట్రోల్స్‌కు దూరంగా ఉండండి ఫ్యాన్స్ మీట్‌లో
### అభిమానులకు అల్లు అర్జున్ పిలుపు




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాదలోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానుల ఒదరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు.సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబో తున్నాడు బన్నీ.

## నా పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు
### రిజర్వేషన్ల వివాదంపై స్పందించిన నటి శిల్పా శెట్టి



రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకొచ్చింది. రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

## ప్రశాంత్ నీల్ హారర్ మూవీ
## వాయిదా రిలీజ్ ఎప్పుడంటే




మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చిందద్.ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు. ఆయన ఈ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉండటం వల్ల 418 పై ప్రారంభం నుంచే మంచి బజ్ ఏర్పడింది. ఆయన పేరు జత కావడంతో సినిమా స్థాయిపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తుండగా, వెంకీ జీజీ సంగీతం అందిస్తున్నారు. హారర్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మేళవిస్తూ దర్శకుడు సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల వాయిదా పడినప్పటికీ, సినిమా విడుదలపై చిత్రబృందం పూర్తి నమ్మకంతో ఉంది. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది. దీంతో అభిమానులు ఇప్పుడు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ది ప్యారడైజ్‌లో కీర్తి సురేష్ మాస్ స్టెప్పులు
### నాని-శ్రీకాంత్ ఓదెల సినిమాలో స్పెషల్ సాంగ్‌పై హాట్ టాక్



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్--కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

### రావు బహదూర్ ఓటీటీ డేట్ ఫిక్స్ సత్యదేవ్ సైకాలజికల్
## థ్రిల్లర్ నెట్‌ఫ్లిక్స్‌లో ఎప్పటి నుంచి అంటే




విభిన్న కథలను ఎంచుకుంటూ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సత్యదేవ్ నటించిన తాజా చిత్రం 'రావు బహదూర్' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సైకాలజికల్ థ్రిల్లర్ మూవీ ఎప్పుడెప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు వస్తుందా అని ఎదురుచూస్తున్న సినీ ప్రియులకు ఎట్టకేలకు గుడ్ న్యూస్ వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని అధికారికంగా ప్రకటించింది. జూలై 3న థియేటర్లలో విడుదలైన 'రావు బహదూర్' ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. ముఖ్యంగా సినిమా కథ, సైకాలజికల్ థ్రిల్లర్ ట్రీట్‌మెంట్, సత్యదేవ్ నటనకు ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఈ చిత్రాన్ని జూలై 31 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సంస్థ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. దీంతో దక్షిణాది ప్రేక్షకులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించే అవకాశం పొందనున్నారు. ఈ చిత్రంలో సత్యదేవ్ మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. పాత్రలోని భావోద్వేగాలు, మానసిక సంఘర్షణలను ఆయన తెరపై అద్భుతంగా ఆవిష్కరించారని విమర్శకులు ప్రశంసించారు. కథానాయకుడిగా మాత్రమే కాకుండా, పాత్రకు పూర్తి న్యాయం చేసే నటుడిగా సత్యదేవ్ మరోసారి తన సత్తాను నిరూపించుకున్నారు.ఈ సినిమాలో హీరోయిన్‌గా దీపా థామస్ నటించగా, ఆమె కూడా తన పాత్రలో ఆకట్టుకున్నారు. ఇద్దరి మధ్య సన్నివేశాలు కథను మరింత బలపరిచేలా ఉన్నాయని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. ఈ చిత్రానికి దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వం వహించారు. తనదైన కథన శైలి, పాత్రల రూపకల్పన, ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయడంలో ఆయన విజయవంతమయ్యారు. సైకాలజికల్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రం చివరి వరకు ఆసక్తిని నిలబెట్టేలా తెరకెక్కిందనే ప్రశంసలు అందుకుంది. సాంకేతిక నాణ్యత సినిమాకు మరింత బలం చేకూర్చాయి.

### దేశాన్ని కుదిపేసిన ఫ్రీడమ్ 251 స్కామ్ నేపథ్యంలో
## ఆజాదీ 501 ఆసక్తికరంగా ట్రైలర్




కేవలం రూ.251కే స్మార్ట్‌ఫోన్ అందిస్తామంటూ 'ఫ్రీడమ్ 251' పేరుతో కొన్నేళ్ల క్రితం దేశవ్యాప్తంగా జరిగిన అతిపెద్ద డిజిటల్ స్కామ్ ఆధారంగా తెలుగులో 'ఆజాదీ 501' అనే వెబ్ సిరీస్ రాబోతుంది. రూ.20 వేలు సంపాదించే ఒక సాధారణ మధ్యతరగతి కుర్రాడు రూ.501కే ఫోన్ ఇస్తానని చెప్పే ఆలోచన, దాని వెనుక ఉన్న ఆశయాలు, ఆ తర్వాత చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు మరియు కార్పొరేట్ మోసం నేపథ్యంలో ఈ టెక్ డ్రామాను మేకర్స్ రూపొందించారు.శివతేజ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో తేజ కాట్రగడ్డ, హర్షవర్ధన్, గీతా భాస్కర్, శశాంక్, రవివర్మ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. థర్స్ డే సినిమాస్ బ్యానర్‌పై రచన రెడ్డి ములుముడి నిర్మించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ ట్రైలర్ ప్రేక్షకులలో అమితమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను జూలై 29 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

## ఆదర్శ కుటుంబం 47 నుంచి కొత్త గ్లింప్స్
## స్వర్ణగా శ్రీనిధి శెట్టి పరిచయం




విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ శ్రీనిధి శెట్టి పోషిస్తున్న 'స్వర్ణ' పాత్రను పరిచయం చేస్తూ సరికొత్త గ్లింప్స్‌ను పంచుకున్నారు.ఈ ఆడాళ్ళకి ఆటీట్యూడ్ తప్ప గ్రాటీట్యూడ్ ఉండదంటూ త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.


**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111**